# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 2 బులిటెన్ : 263 (కాంప్లిమెంటరీ కాపీ) 8-6 - 2024 పేజీలు : 14

Digital Edition




## రైతులు అధైర్య పడొద్దు

## దోషులకు శిక్ష తప్పదు

- వర్షాకాలం పంటలకు నీరందిస్తాం
- తుమ్మిడిహట్టి నిర్మించి తీరుతాం
- ఎన్డీఎస్ నివేదిక ఆధారంగా యుద్ధ ప్రాతిపదికన డ్యామ్‌కు మరమ్మతులు
- జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదు :భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– భూపాలపల్లి/మంథని

రైతులు అధైర్య పడొదు.. ఈ వానాకాలం సీజన్‌కు సాగునీళ్లిస్తామని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం నాసిరకంగా నిర్మించడం వల్లే మేడిగడ్డ కుంగిందన్నారు. ప్రాజెక్టు రిపేర్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద మరమ్మతు పనులు చేపట్టినట్టు చెప్పారు. వివరాలు 2లో



## 12న చంద్రబాబు ప్రమాణస్వీకార ముహూర్తం ఉ.11.27

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరేందుకు సిద్ధమవుతోంది.

12న చంద్రబాబు ప్రమాణస్వీకార ముహూర్తం ఉ.11.27

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.. కేసరపల్లి వేదిక గన్నవరం మైదానంపై టీడీపీ నేతల మొగ్గు

అమరావతి: గన్నవరం, తాడేపల్లి టౌన్, జూన్ 7: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు గన్నవరం వద్ద కేసరపల్లిలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భారీ కార్యక్రమానికి అనువైన ప్రదేశం కోసం తెలుగుదేశం పార్టీ నేతలు, అధికారులు శుక్రవారం స్థలాన్వేషణ చేశారు. వివరాలు 2లో

## ఎన్డీఏ నేతగా మోడీ



- బలపర్చిన చంద్రబాబు, నితీశ్
- ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన రాష్ట్రపతి
- మూడోసారి ప్రధానిగా ఆదివారం ప్రమాణస్వీకారం

న్యూఢిల్లీ : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి చెందిన పలు పార్టీల ఎంపీలు మోడీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్.. మోడీ పేరును ప్రతిపాదించారు. వివరాలు 2లో



## పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న.

కాంగ్రెస్ అభ్యర్థిని వరించిన విజయం

నల్లగొండ-ఖమ్మం-వరంగల్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో వీడిన ఉత్కంఠ


ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా మల్లన్నకే ఆధిక్యం

సీఈవో అనుమతితో విజేతగా ప్రకటించిన ఆర్వో.. సిటింగ్ సీటును కోల్పోయిన బీఆర్ఎస్

వివరాలు 2లో

నల్లగొండ, జూన్ 7:

ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికలోనూ బీఆర్ఎసకు భంగపాటు తప్పలేదు. సిటింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఆ పార్టీ నిలబెట్టుకోలేకపోయింది.



## ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించండి

### ప్రభుత్వ శాఖలకు డిప్యూటీ సీఎం ఆర్థికశాఖ మంత్రి భట్టి ఆదేశాలు

హైదరాబాద్‌బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండేండ్ల ఆర్థిక ప్రగతిని పరిశీలించారు. వివరాలు 2లో

# రైతులు అధైర్య పడొద్దు

వర్షాకాలం పంటలకు నీరందిస్తాం

– తుమ్మిడిహట్టి నిర్మించి తీరుతాం

– ఎన్డీఎస్ నివేదిక ఆధారంగా యుద్ధ ప్రాతిపదికన డ్యామ్‌కు మరమ్మతులు

– జ్యుడీషియల్ ఎంక్వయిరీ తర్వాత దోషులకు శిక్ష తప్పదు :భారీ నీటిపారుదల శాఖమంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

– భూపాలపల్లి/మంథని

రైతులు అధైర్య పడొద్దు.. ఈ వానాకాలం సీజన్‌కు సాగునీళ్లిస్తామని భారీ నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం నాసిరకంగా నిర్మించడం వల్లే మేడిగడ్డ కుంగిందన్నారు. ప్రాజెక్టు రిపేర్లను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, అందుకుని యుద్ధ ప్రాతిపదికన మరమ్మతులు చేస్తున్నట్టు తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల వద్ద మరమ్మతు పనులు చేపట్టినట్టు చెప్పారు. శుక్రవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని అన్నారం, మేడిగడ్డ లక్ష్మీబ్యారేజ్, పెద్దపల్లి జిల్లాలోని సుందిళ్ల(పార్వతి) బ్యారేజీని మంత్రి సందర్శించారు. మరమ్మతు పనులను పరిశీలించి.. ఇంజినీర్లను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మేడిగడ్డలోని ఎల్‌ఎంటీ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మంత్రి మాట్లాడారు.

ప్రాజెక్టు మరమ్మతులను గత ప్రభుత్వం పట్టించుకోలేదని, తాము అధికారంలోకి రాగానే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అధికారులతో ప్రాజెక్టును సందర్శించి ప్రాజెక్టు రక్షణ కోసం 3 ఏజెన్సీలకు పనులు అప్పగించినట్టు తెలిపారు. ప్రాజెక్టు నిర్మాణంలో జరిగిన తప్పిదాలను తెలుసుకునేందుకు జస్టిస్ ఘోష్ కమిషన్ బ్యారేజీ సందర్శనకు వస్తుందన్నారు. తమ మ్యానిఫెస్టోలో చెప్పిన విధంగా తమ్మిడిహెట్టి ప్రాజెక్టు తప్పనిసరిగా నిర్మిస్తామన్నారు. వర్షాకాలం లోపు మరమ్మతులు వేగవంతం చేసి రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. అన్నారం ప్రాజెక్ట్‌లో 60శాతం, మేడిగడ్డ లక్ష్మీ బ్యారేజ్‌లో 80 శాతం పనులు పూర్తి కావొచ్చాయన్నారు. సుందిళ్లలో మాత్రం పనులు నత్తనడకన సాగుతుండటంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ కట్టడానికి గత ప్రభుత్వం రూ.94 వేల కోట్లు ఖర్చు చేస్తే లక్ష ఎకరాల ఆయకట్టు మాత్రమే తయారైందని, అది కూడా ఇప్పుడు కుంగుబాటుకు గురైందని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌లోని మూడు బ్యారేజీలకు నష్టం వాటిల్లిందని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 94 వేల కోట్ల రూపాయలకు వడ్డీ కడుతున్నామన్నారు. మేడిగడ్డ బ్యారేజ్‌ను ఎల్అండ్‌టి, అన్నారం ఆఫ్రాన్ కన్‌స్ట్రక్షన్స్, సుందిళ్ల బ్యారేజీని నవయుగ కంపెనీలతో తాత్కాలిక మరమ్మతులు చేపిస్తున్నామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై జ్యుడీషియల్ విచారణ నడుస్తోందని తెలిపారు. ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసిన దోషులకు శిక్ష తప్పదని అన్నారు. గత ప్రభుత్వం పాలమూరు–రంగారెడ్డికి రూ.23,500 కోట్లు ఖర్చు పెట్టి ఎకరం ఆయకట్టు ఇవ్వలేదన్నారు. సీతారామ ప్రాజెక్టుకు రూ.7000కోట్లు ఖర్చుపెట్టినా ఎకరం ఆయకట్టు ఇవ్వలేదన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడే తుమ్మిడిహట్టి దగ్గర రూ.38వేల కోట్లతో 16లక్షల ఎకరాలకు సాగునీరు అందించేందుకు డిపిఆర్ సిద్ధం చేసినట్టు తెలిపారు. గత ప్రభుత్వం ఆ ప్రాజెక్టు పక్కన పెట్టి కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం చేస్తే దీని కరెంట్ బిల్లే రూ.10 వేల కోట్లు వస్తోందని ఎద్దేవా చేశారు. తక్కువ ఖర్చుతో ఎక్కువ ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని తెలిపారు.

సుందిళ్ల మరమ్మతులపై అసంతృప్తి

సుందిళ్ల బ్యారేజ్ పునరుద్ధరణ పనుల్లో ఆలస్యంపై మంత్రి ఉత్తమ్ అసంతృప్తి వ్యక్తం చేశారు. యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారులను, గుత్తేదారు ఏజెన్సీలను ఆదేశించారు. జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ అందించిన సూచనల ప్రకారం మరమ్మతులు, పునరుద్ధరణ పనులు వేగవంతంగా పూర్తి కావాలన్నారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిలో ఆశించిన మేర ఫలితం కనపడటం లేదని, అదనపు బృందాలను ఏర్పాటు చేసి పనులు వేగవంతం చేయాలని అధికారులను, గుత్తేదారులను ఆదేశించారు. ఏ పని ఎప్పటి వరకు పూర్తవుతుందో కాగితంపై షెడ్యూల్ రూపొందించి అందించాలన్నారు. బ్యారేజ్ సమీపంలో గల పంప్‌హౌస్ సంరక్షణ కోసం నిర్మిస్తున్న కట్ట వల్ల స్థానికులకు కలిగే నష్టాన్ని స్థానిక మంత్రితో కలిసి అంచనా వేసి పరిష్కార మార్గాలను సూచిస్తూ ప్రతిపాదనలు సమర్పించాలని సంబంధిత ఇంజినీరింగ్ అధికారిని ఆదేశించారు.

మంత్రి వెంట ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా, ఎస్పీ కిరణ్ ఖరే, నీటిపారుదల శాఖ ఈఎన్‌సీ జనరల్ జి.అనిల్ కుమార్, ఇంజినీర్లు, ఎల్అండ్‌టీ, అస్కాన్, నవయుగ సంస్థల ప్రతినిధులు తదితరులు ఉన్నారు.

జాతీయ హోదా ఇవ్వలేదు..

కాళేశ్వరం ప్రాజెక్టుకు కేంద్రం జాతీయ హోదా ఇవ్వలేదని గత ప్రభుత్వ నాయకులు తెలిపారని, తాము అధికారంలోకొచ్చిన తర్వాత కేంద్ర జల వనరులశాఖ మంత్రిని కలిస్తే అసలు జాతీయ హోదా కోసం వారు దరఖాస్తు చేసుకోలేదని తెలిపారన్నారు. పాలమూరు – రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని కోరితే 60శాతం నిధులు కేంద్రం నుంచి కల్పిస్తామని హామీ ఇచ్చారన్నారు. తుమ్మిడిహట్టి నుంచి ఎల్లంపల్లి వరకు గతంలోనే డిజైన్ చేసిన డీపీఆర్ ప్రకారం పనులు పూర్తి చేస్తామని తాము మ్యానిఫెస్టోలో కూడా ప్రకటించినట్టు గుర్తు చేశారు.

ఎల్అండ్‌టి ఇంజినీరింగ్ చీఫ్ మాట్లాడుతూ.. ఎన్‌డీఎస్‌ఏ కమిటీ సూచనల మేరకు జీఆర్‌పీ టెస్ట్, ఈఆర్‌పి టెస్ట్, స్కైండ్ ఫైల్స్, ఇంటిగ్రిటిసిటీ చేయమన్నారని, గేట్లు ఎత్తి ఉంచాలని తెలిపారన్నారు. వరదలు వస్తే 5మీటర్ల ఎత్తులో జియో ట్యూబ్‌లు ఏర్పాటు చేస్తే నీటిని ఎత్తిపోయొచ్చన్నారు. అన్నారంలో 11మీటర్లు నీటిని ఆపితే ఎత్తిపోయొచ్చని, సుందిళ్లలో 9 మీటర్లు ఆపితే ఎత్తిపోయొచ్చని అన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా మల్లన్న..

కాంగ్రెస్ అభ్యర్థిని వరించిన విజయం

నల్లగొండ–ఖమ్మం–వరంగల్ నియోజకవర్గ ఉప ఎన్నిక ఓట్ల లెక్కింపులో వీడిన ఉత్కంఠ

ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా మల్లన్నకే ఆధిక్యం

సీఈవో అనుమతితో విజేతగా ప్రకటించిన ఆర్వో.. సిటింగ్ సీటును కోల్పోయిన బీఆర్ఎస్

**నల్లగొండ, జూన్ 7:**

ఎమ్మెల్సీ పట్టభద్రుల స్థానానికి జరిగిన ఉప ఎన్నికలోనూ బీఆర్ఎసకు భంగపాటు తప్పలేదు. సిటింగ్ ఎమ్మెల్సీ స్థానాన్ని సైతం ఆ పార్టీ నిలబెట్టుకోలేకపోయింది. శాసనమండలి నల్లగొండ– ఖమ్మం– వరంగల్ పట్టభద్రుల నియోజకవర్గ ఉపఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్‌కుమార్ విజయం సాధించారు. ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు అనంతరం కూడా ప్రధాన ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి ఏనుగు రాకేశ్‌రెడ్డి కంటే భారీ ఆధిక్యంలో ఉండడంతో మల్లన్నను విజేతగా ప్రకటించారు. స్వతంత్ర అభ్యర్థులతోపాటు బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్ తర్వాత కూడా మల్లన్న దాదాపు 18 వేల ఓట్ల ఆధిక్యంలో ఉన్నారు. కానీ, కోటా ఓటు లభించకపోవడంతో ఈసీ ఉన్నతాధికారుల అనుమతి తీసుకున్న తర్వాత ఎన్నికల రిటర్నింగ్ అధికారి హరిచందన.. మల్లన్నను విజేతగా ప్రకటించారు. పట్టభద్రుల ఎమ్మెల్సీగా ఉన్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి.. ఇటీవలి అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ తరపున జనగామ ఎమ్మెల్యేగా గెలవడంతో ఇక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది.

ఈ స్థానానికి మే 27న పోలింగ్ జరగ్గా.. బుధవారం ఉదయం కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. మొత్తం 4,63,839 ఓట్లకు 3,36,013 ఓట్లు పోలయ్యాయి. ఇందులో 25,824 ఓట్లు చెల్లకుండా పోయాయి. మొదటి ప్రాధాన్య ఓట్ల లెక్కింపు పూర్తయ్యేటప్పటికి కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు 1,22,813 ఓట్లు దక్కగా, బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి 1,04,248, బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్‌రెడ్డికి 43,318, స్వతంత్ర అభ్యర్థి పాలకూరి అశోక్‌కు 29,697 ఓట్లు వచ్చాయి. మొదటి ప్రాధాన్యంలో ఎవరికీ 'కోటా' ఓటు 1,55,095 రాకపోవడంతో ఎలిమినేషన్ పద్ధతిలో ద్వితీయ ప్రాధాన్య ఓట్ల లెక్కింపు చేపట్టారు. శుక్రవారం రాత్రి వరకు మూడో స్థానంలో ఉన్న ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేషన్ ప్రక్రియ కొనసాగగా.. కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్న దాదాపు 18వేల ఓట్లతో ముందంజలో ఉన్నారు. కోటా ఓటు రాకపోవడంతో ఎన్నికల నిబంధనల ప్రకారం మల్లన్నను విజేతగా ప్రకటించేందుకు ఎన్నికల కమిషన్ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి(సీఈవో)ని కోరుతూ రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన లేఖ పంపారు. చివరకు సీఈవో అనుమతితో ఎమ్మెల్సీగా మల్లన్న గెలుపొందినట్లు ఆర్వో ప్రకటించారు.

బీఆర్ఎస్ ఆశలు గల్లంతు

స్వతంత్ర అభ్యర్థి అశోక్‌కుమార్, బీజేపీ అభ్యర్థి గుజ్జుల ప్రేమేందర్‌రెడ్డి ఎలిమినేట్ అయితే... వారి బ్యాలెట్లలో తమకు ద్వితీయ ప్రాధాన్యత ఓట్లు అధికంగా వస్తాయని భావించిన బీఆర్ఎస్ ఆశలు గల్లంతయ్యాయి. బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డికి బీజేపీ క్యాడర్‌తో సన్నిహిత సంబంధాలు ఉండడం, ఆయన ఇటీవలి వరకు బీజేపీలో క్రియాశీలకంగా పని చేసి ఉన్న నేపథ్యంలో బీజేపీకి మొదటి ప్రాధాన్య ఓటేసిన ఓటర్లలో సింహభాగం ద్వితీయ ప్రాధాన్య ఓటును రాకేశ్‌రెడ్డికి వేస్తారని భావించారు. అయితే, ఆ ఓట్లు రాకేశ్‌కు ఏకపక్షంగా పడలేదు. రాకేశ్‌తో సమానంగా మల్లన్నకు ఓట్లు దక్కాయి. చివరి వరకూ ఆధిక్యంలో ఉన్న మల్లన్ననే విజయం వరించింది.

మూడో ప్రయత్నంలో ఎమ్మెల్సీగా ఎన్నిక

జర్నలిస్టుగా, ప్రశ్నించే గొంతుకగా చిరపరిచితుడైన తీన్మార్ మల్లన్న ఎట్టకేలకు మూడో ప్రయత్నంలో ఎమ్మెల్సీగా విజయం సాధించారు. 2015లో మొదటిసారి కాంగ్రెస్ అభ్యర్థిగా ఆయన బరిలో నిలి చి ఓటమిపాలయ్యారు. ఆతర్వాత 2021లో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగి బీఆర్ఎసకు బలమైన పోటీ ఇచ్చారు. మూడో ప్రయత్నంలో ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో ఉండి విజయం సాధించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంతో నేరుగా కొట్లాడిన క్రమంలో మల్లన్నపై 59వరకు కేసులు నమోదయ్యాయి.

ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు : మల్లన్న

విజయం ఖాయం కావడంతో రాత్రి పది గంటల సమయంలో కాంగ్రెస్ అభ్యర్థి మల్లన్న కౌంటింగ్ హాల్ బయటకు వచ్చి విజయసంకేతం చూపారు. ద్వితీయ ప్రా?ధాన్య ఓట్ల లెక్కింపు తర్వాత కూడా తాను 18వేల పైచిలుకు మెజార్టీతో ఉన్నానని, లాంఛనాలు పూర్తయ్యాక అధికారికంగా ప్రకటిస్తారని వెల్లడించారు. తన గెలుపునకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ప్రకటన రాకముందే ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు సంబరాలు జరుపుకోగా, సోషల్‌మీడియాలో శుభాకాంక్షల వెల్లువ కొనసాగింది.

నైతిక విజయం నాదే: రాకేశ్‌రెడ్డి

తాను సాంకేతికంగా ఓడినా, నైతికంగా తనదే గెలుపని బీఆర్ఎస్ అభ్యర్థి రాకేశ్‌రెడ్డి పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రం వద్ద ఆయన మీడియాతో మాట్లాడుతూ చట్టసభలో అడుగుపెట్టలేకపోయినా ప్రజల తరుపున ప్రభుత్వంతో పోరాడుతూనే ఉంటానని ప్రకటించారు. తన గెలుపుని అన్ని రాజకీయ పార్టీలు కోరుకున్నాయని, జేడీలక్ష్మీనారాయణవంటి మేధావులు తనకు మద్దతు ఇచ్చారని తెలిపారు. వారందరికీ కృతజ్ఞతలు చెప్పారు. 12ఏళ్లుగా ప్రజల కోసం పనిచేస్తున్నానని, బీఆర్ఎస్ శ్రేణులు ఎన్నికలో పోరాటపటిమ చూపారని కొనియాడారు.

# ఎన్డీఏ నేతగా మోడీ

– బలపర్చిన చంద్రబాబు, నితీశ్

– ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించిన రాష్ట్రపతి

– మూడోసారి ప్రధానిగా ఆదివారం ప్రమాణస్వీకారం



న్యూఢిల్లీ : బీజేపీ నేతృత్వంలోని ఎన్డీఏ కూటమికి చెందిన పలు పార్టీల ఎంపీలు మోడీని తమ నాయకుడిగా ఎన్నుకున్నారు. పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో జరిగిన సమావేశంలో బీజేపీ సీనియర్ నాయకుడు రాజ్‌నాథ్‌సింగ్.. మోడీ పేరును ప్రతిపాదించారు. ఆయన నాయకత్వాన్ని సమర్థిస్తూ ఎన్డీఏ ఎంపీలు ఏకగ్రీవ తీర్మానం చేశారు. దీంతో ప్రధానిగా మూడోసారి ప్రమాణస్వీకారం చేయటానికి ఆయనకు మార్గం సుగమమైంది. ఈ సమావేశానికి ఎన్డీఏలోని పలు పార్టీల అధినేతలు, ముఖ్యనాయకులు, ఎంపీలు, ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. ఎన్డీఏ ఎంపీల సమావేశానికి ముందు బీజేపీ సీనియర్ నేత ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ.. ఆదివారం నాడు ప్రధానిగా మోడీ ప్రమాణస్వీకారం చేస్తాడని స్పష్టం చేశారు. ఈ నెల 9న సాయంత్రం ఆరు గంటలకు మోడీ ప్రమాణస్వీకార కార్యక్రమం ఉంటుందని పాత పార్లమెంటు భవనంలోని సెంట్రల్ హాల్‌లో మోడీ నాయకత్వాన్ని సమర్థించటానికి సమావేశమైన ఎన్డీఏ నేతలతో ప్రహ్లాద్ జోషి అన్నారు.

ఎన్డీఏ భేటీలో పొగడ్తలే%ా

%నరేంద్ర మోడీ నాయకత్వంపై టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రశంసల జల్లు కురిపించారు. భారత్‌కు సరైన సమయంలో సరైన నాయకుడు దొరికారని, ఆయన మోడీ అని చంద్రబాబు పొగిడారు. మోడీకి విజన్, ఉత్సాహం ఉన్నాయన్నారు. పరిపూర్ణ కార్యదక్షత కలిగిన నాయకుడని అన్నారు.

దేశానికి మోడీ ఒక స్ఫూర్తి: పవన్ కల్యాణ్

ఎన్డీఏ నేతగా మోడీ పేరును బలపరుస్తూ మాట్లాడిన పవన్ కల్యాణ్ ఆయనపై ప్రశంసల జల్లు కురింపించారు. దేశానికి మోడీని ఒక స్ఫూర్తిగా అభివర్ణించారు. ఆ స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో అద్భుత విజయం సాధించామన్నారు. ఆయన దిశానిర్దేశంతో ఏపీలో 91 శాతం పైగా సీట్లు సాధించామని తెలిపారు. మోడీ వెనుక తామంతా ఉన్నామని ప్రకటించారు. ఎన్డీఏ పక్ష నేతగా మోడీకి వారి పూర్తి మద్దతు ఉంటుందన్నారు

మోడీ కూడా పోటీపడి..

ప్రధాని మోడీ మాట్లాడుతూ లక్షలాది మంది కార్యకర్తలు రాత్రింబవళ్లు కష్టపడటంతో ఎన్డీఏ కూటమి మెజార్టీ సాధించిందని ప్రధాని మోడీ అన్నారు. కూటమికి మద్దతు తెలిపిన పార్టీలు, అధినేతలు, ఎంపీలకు మోడీ ధన్యవాదాలు తెలియజేశారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై మోడీ ప్రశంసలు కురిపించారు. ''ఇక్కడ కూర్చున్నాడు చూడండి.. ఈయన పవన్ కల్యాణ్ కాదు, తుఫాన్” అని సంబోధించారు. దానికి పవన్ కల్యాణ్ ఉబ్బితబ్బి బ్బైపోయారు. ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమికి ప్రజలు అఖండ విజయం అందజేశారని గుర్తుచేశారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు తో కలిసి పవన్ కల్యాణ్ చారిత్రాత్మక విజయం సాధించారని అన్నారు.

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా..

ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ నాయకుడిగా మోడీ పేరును సీనియర్ బీజేపీ నాయకుడు రాథ్‌నాథ్‌సింగ్ ప్రతిపాదించారు. ఈ ప్రతిపాదనకు బీజేపీ నాయకులతో పాటు ఎన్డీఏ నేతలు మద్దతు పలికారు. లోక్‌సభలో బీజేపీ నాయకుడిగా, ఎన్డీఏ పార్లమెంటరీ పార్టీ, బీజేపీ పార్లమెంటరీ పార్టీ నేతగా.. ఇలా మూడు ప్రతిపాదనలకు మోడీ పేరును రాజ్‌నాథ్ సింగ్ సిఫారసు చేశారు. మద్దతు తెలిపిన బీజేపీ అగ్రనాయకులు అమిత్ షా, నితిన్ గడ్కరీ వంటి సీనియర్ నాయకులు, ఎన్డీఏ ఇతర సీనియర్ నాయకులు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, హెచ్‌డి కుమారస్వామి (జేడీఎస్, కర్నాటక), బీహార్ సీఎం, జేడీ(యూ) చీఫ్ నితీశ్ కుమార్‌లు ఉన్నారు. దీంతో భారతదేశ మూడో ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయటానికి మోడీకి మార్గం సుగమమైంది. దీనితో పాటు మోడీని కూటమి అధినేతగా ప్రతిపాదిస్తూ బీజేపీ అధ్యక్షుడు జె.పి నడ్డా చేసే తీర్మానాన్ని ఆమోదించటం కోసం ఎన్డీఏ ఎంపీలతో పాటు కూటమిలోని ముఖ్యమంత్రులు, సీనియర్ నాయకులు హాజరయ్యారు. కాగా, కూటమి నేతగా తనను ఎన్నుకోవటంతో మద్దతిస్తున్న ఎంపీల జాబితాను మోడీ.. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసి సమర్పించారు. కూటమి నేతలతో కలిసి శుక్రవారం సాయంత్రం రాష్ట్రపతి భవన్‌కు వెళ్లిన ఆయన.. ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారు. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు అవకాశం ఇవ్వాలని కోరారు. అనంతరం, మోడీ మీడియాతో మాట్లాడారు.

# ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించండి




ప్రభుత్వ శాఖలకు డిప్యూటీ సీఎం

ఆర్థికశాఖ మంత్రి భట్టి ఆదేశాలు

హైదరాబాద్‌బ్యూరో:

రాష్ట్ర ప్రభుత్వ ఆదాయం పెంచే మార్గాలు అన్వేషించాలని ఉప ముఖ్యమంత్రి, ఆర్థికశాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. శుక్రవారం సచివాలయంలో వివిధ శాఖల ఉన్నతాధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆర్థిక, రెవెన్యూ, ఎక్సైజ్, రవాణా, ఆరోగ్యశ్రీ విభాగాల పనితీరును సమీక్షించారు. రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రెండేండ్ల ఆర్థిక ప్రగతిని పరిశీలించారు. అన్ని శాఖలు ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగాన్ని పటిష్టపరిచి బడ్జెట్ అంచనాలను అందుకోవాలని సూచించారు. అలాగే ఆదాయం పెంచుకునేందుకు వాణిజ్య పన్నుల శాఖలో వేసిన కమిటీ పనితీరును ఆర్టీసీ ప్రస్తుతం వివిధ బ్యాంకులు, సంస్థలకు చెల్లిస్తున్న రుణాల వడ్డీ రేట్లను సమీక్షించుకొని, తక్కువ వడ్డీ రేటు ఇచ్చే సంస్థలకు రుణాలు బదలాయించుకోవాలని ఆదేశించారు. ఇటీవల సింగరేణిలో ఇలాంటి ప్రయోగం చేయడం ద్వారా వందల కోట్ల ప్రయోజనం చేకూరిందంటూ ఆ వివరాలను ఆర్టీసీ, రవాణా శాఖ అధికారులకు వివరించారు. ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్నాయనీ, ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ఈ ప్రక్రియ ప్రారంభమైనా పురోగతి లేకపోవడానికి కారణాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ భూములు కబ్జా చేసి ఎల్ఆర్ఎస్ ద్వారా ప్రయోజనం పొందే ప్రమాదం ఉందనీ, అందువల్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు. హౌసింగ్ బోర్డ్, రాజీవ్ స్వగృహ పథకాల ద్వారా నిర్మించిన ఇండ్లు, వచ్చిన ఆదాయ వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటికీ విక్రయించని ఇండ్లు, ఇండ్ల స్థలాల పరిస్థితిని సమీక్షించారు. ఆరోగ్యశ్రీ బకాయిలను నెలవారి చెల్లించే పద్ధతిని ఆచరణలో పెడతామన్నారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అమలు చేస్తున్న ప్యాకేజీల ధరలకే ప్రయివేటు ఆస్పత్రుల్లో చికిత్సలు అందించేలా వారిని ఒప్పించాలని, ఈ పథకం సామాజిక బాధ్యతలో భాగమని వివరిస్తూ, వారితో చర్చలు జరపాలని చెప్పారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు, కమర్షియల్ టాక్స్ కమిషనర్ శ్రీదేవి, రవాణా శాఖ కమిషనర్ బుద్ధ ప్రసాద్, ఆర్థిక శాఖ జాయింట్ సెక్రెటరీ హరిత, డిప్యూటీ సీఎం స్పెషల్ సెక్రటరీ కృష్ణ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# 12న చంద్రబాబు ప్రమాణస్వీకార ముహూర్తం ఉ.11.27



రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరేందుకు సిద్ధమవుతోంది.

12న చంద్రబాబు ప్రమాణస్వీకార ముహూర్తం ఉ.11.27

చంద్రబాబు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారు.. కేసరపల్లి వేదిక

గన్నవరం మైదానంపై టీడీపీ నేతల మొగ్గు

**అమరావతి: గన్నవరం, తాడేపల్లి టౌన్, జూన్ 7:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 12న ముఖ్యమంత్రిగా చంద్రబాబు గన్నవరం వద్ద కీసరపల్లిలో ప్రమాణ స్వీకారం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ భారీ కార్యక్రమానికి అనువైన ప్రదేశం కోసం తెలుగుదేశం పార్టీ నేతలు, అధికారులు శుక్రవారం స్థలాన్వేషణ చేశారు. రాజ్‌భవన్‌లో కాకుండా బహిరంగ సభలో, ప్రజల సమక్షంలో ప్రమాణ స్వీకారం చేయాలని చంద్రబాబు ఇప్పటికే నిర్ణయం తీసుకొన్నారు. ప్రమాణ స్వీకారానికి ప్రధాని నరేంద్ర మోదీతోపాటు మరికొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా హాజరు కానున్నారు. ప్రజలు కూడా భారీగా హాజరయ్యే అవకాశం ఉంది. దీంతో ఈ కార్యక్రమం నిర్వహణ కోసం అనువైన స్థలాన్ని ఎంపిక చేసేందుకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు, పార్టీ ముఖ్య నేత టీడీ జనార్ధనరావు, పార్టీ జోనల్ సమన్వయకర్త సత్యనారాయణ రాజుతోపాటు కొందరు అధికారులు శుక్రవారం వివిధ ప్రాంతాలను పరిశీలించారు. గుంటూరు జిల్లా మంగళగిరి ఎయిమ్స్ ఆస్పత్రికి సమీపంలోని తాడేపల్లి వద్ద సిమెంటు ఫ్యాక్టరీ ఏరియా మైదానంతోపాటు, కృష్ణా జిల్లా గన్నవరంలో కేసరపల్లి వద్ద ఉన్న మరో మైదానాన్ని వారు చూశారు. వాటిలో కేసరపల్లి వద్ద ఉన్న మైదానం జాతీయ రహదారి పక్కన ఉంది. విమానాశ్రయం నుంచి అతి దగ్గరగా ఉండడంతో విఐపీల రాకపోకలకు అనువుగా ఉంటుందన్న అభిప్రాయం పార్టీ నేతల్లో వ్యక్తమైంది. తాడేపల్లి వద్ద ఉన్న మైదానానికి వెళ్లే రోడ్డు అంత విశాలంగా లేకపోవడం వల్ల రాకపోకలకు ఇబ్బంది ఉంటుందని, సెక్యూరిటీ సమస్యలు కూడా ఏర్పడే అవకాశం ఉందని కొందరు నేతలు భావించారు. దీనిపై శనివారం తుది నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. ఈ నెల 12న ఉదయం 11.27 గంటలకు చంద్రబాబు ప్రమాణ స్వీకారం ఉంటుందని టీడీపీ వర్గాలు తెలిపాయి.

## మంచిర్యాలలో రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరిన రెడ్ క్రాస్



– మంచిర్యాల డి.సి.పి అశోక్ కుమార్ కు వినతి పత్రం ఇచ్చిన ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల టౌన్:

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మంచిర్యాల జిల్లా సభ్యులు శుక్రవారం మంచిర్యాల జిల్లా డీసీపీ అశోక్ కుమార్ ను కలిసి రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల జిల్లా ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ లో వేసవికాలం కావున రక్త నిలవలు పూర్తిగా తగ్గాయి అని తల సేమియా సికిల్ సెల్ పిల్లలు ప్రత్యేకగా పోరాడుతున్నారని అన్నారు. ప్రస్తుతం వేసవి కాలం మండుతున్న ఎండల కారణంగా మరియు రక్తదాన శిభిరాల నిర్వహణకులు, స్వచ్ఛంద రక్తదాతలు ముందుకు రాక రక్తనిధి కేంద్రంలో నిలువలు పూర్తిగా అట్టడుగు స్తాయికి చేరుకున్నాయి కావున మంచిర్యాల జిల్లా డిసిపి గారిని కలిసి రక్తదాన శిబిరాలు నిర్వహిచాలని కోరుతూ వినతి పత్రం అందచేయడం జరిగినది, దీనికి మంచిర్యాల డిసిపి సానుకూలంగా స్పందించి రక్తదాన శిబిరం నిర్వహిస్తామని చెప్పడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి మంచిర్యాల ఛైర్మన్ కంకణాల భాస్కర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, జిల్లా కోశాదికారి కె.సత్యపాల్ రెడ్డి మేనేజ్మెంట్ కమిటి సభ్యులు కాసర్ల శ్రీనివాస్, చుంచు శంకర్ వర్మ, ఎడ్ల కిషన్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ జీవతకాల సభ్యుడు కాసర్ల రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన వెల్గపూరి కర్ణాకర్ రావు ..



ప్రజా గొంతుక న్యూస్ గుర్రంపొడు

గుర్రంపోడ్ మండలం బొల్లారం గ్రామానికి చెందిన జంగాల బిక్షం - కరుణ ఏకైక కుమార్తె (ఉషాశ్రీ)నూతన పట్టువస్త్రాలంకరణ మహోత్సవ దర్వేశిపురం ఫంక్షన్ హాల్ నందు పాల్గొని చిన్నారిని వి కె ఆర్ కన్స్ట్రక్షన్ చైర్మన్ , కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు

వెల్గపూరి కర్ణాకర్ రావు ఆశీర్వదించారు వీరితో పాటు ఈ కార్యక్రమంలో జయరాజ్,కామల్ల రాములు, జంగాల చంద్రయ్య,గిరి,కుమార్,సైదులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రెండవ రోజు బడిబాట కార్యక్రమాన్ని చేపట్టిన నెక్కొండ హై స్కూల్




ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి :

వరంగల్ జిల్లా నెక్కొండ మండలం బడి బాట కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు ఆవాస ప్రాంతంలోని బడి ఈడు పిల్లలను గుర్తించి బడిలో చేర్పించే కార్యక్రమం నెక్కొండ గ్రామములో నిర్వహించారు ఈ కార్యక్రమంలో నెక్కొండ గ్రామ పంచాయితీ ముఖ్య కార్యనిర్వహణ అధికారి ,సదానందం పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమాన్ని గ్రామములోని తల్లిదండ్రులు అవకాశాన్ని ఉపయోగించుకొని మీ పిల్లలను మన గ్రామములోని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు జాన్ నాయక్, ఉపాధ్యాయులు ఐలయ్య, బాలికల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలాజీ, అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు గ్రామ పంచాయితీ సిబ్బంది ఐకెపి సిబ్బంది రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు

## దేవలమ్మనాగవరం లో బడిబాట కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం లోని ఉన్నత పాఠశాల దేవలమ్మ నాగారం లో బడి బాట కార్య క్రమాలు నిర్వహించారు ఉన్నత మరియు ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు ఊరు మొత్తం ఇంటి ఇంటికి తిరిగి స్కూల్ కు పంపాలని కోరినారు.ప్రభుత్వ పాఠశాలలో యూనిఫాం బుక్స్ షూస్ పిల్లలకు ఉపయోగపడే చదువుకు సంబంధించిన అన్ని రకాల వస్తువులు ఉచితంగా అందుబాటులో ఉన్నాయి అదేవిదంగా ఈ సంవత్సరం మన పాఠశాల నుండి పదవ తరగతిలో 11 మంది విద్యార్థులు పరీక్ష రాస్తే 9 మంది విద్యార్థులు పాస్ కావడం జరిగింది. కావున అందర్నీ మన ఊరు బడిలో చేర్పించాలని కోరారు.ఈ కార్యక్రమం లో ఎచ్ఎం గురువారావు,సురేఖ పద్మ ,మేరీ,గీత,పాత్రిషియ,అనిల్ కుమార్ రెడ్డి,శారద తదితరులు పాల్గొన్నారు

# కార్ వాషింగ్ సెంటర్ ప్రారంభోత్సవం

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్:

యదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల పట్టణ కేంద్రంలోని 14 వ వార్డులో

కుశాల్ హెూండా షోరూం వెనకాల నూతనంగా ఏర్పాటు చేసినటువంటి

ఎక్స్ ప్రెస్ కార్ వాషింగ్ సెంటర్ ని మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ యువకులు ఉపాధి కొరకు ప్రభుత్వం మీద ఆధారపడకుండా తమ సొంత ఉపాధి ఏర్పాటు చేసుకొని మరియు తన కింద మరో నలుగురికి ఉపాధి కల్పించే విధంగా ఉండాలని అన్నారు అలాగే చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలో శరవేగంగా అభివృద్ధి చెందుతున్న దిశలో యువత స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకొని అభివృద్ధి చెందాలని అన్నారు సర్వీసింగ్ సెంటర్ నూతన టెక్నాలజీ మరియు ఫిల్టర్ వాటర్ మాత్రమే వాడుతున్న ఎక్స్ ప్రెస్ కార్ వాష్' ప్రోప్రైయిటర్ షేక్ మేరాజ్ (చున్ను) మరియు షైక్ మున్నా (స్టార్ ఇంజనీరింగ్ వర్క్స్)నీ చైర్మన్ అభినందించారు. కొత్త ఒరవడికి నాంది పలుకుతున్న ఇటువంటి వ్యాపారస్తులను మరియు యువజన కృషి పట్ల ఆనందాన్ని వ్యక్తపరిచారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ సంధగల్ల విజయ సతీష్,ఎండి బాబాషరీఫ్, బొడిగె



బాలక్రిష్ణ,కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు సుర్వి నరసింహగౌడ్,ఆవుల యేసు,ఎండి పాష,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉడుగు శ్రీనివాస్, గోషిక వినయ్, బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మునుకుంట్ల సత్యనారాయణ, ఉష్కాకుల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు

# బడిబాట కార్యక్రమం ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డిరాజు

ప్రజా గొంతుక న్యూస్/చౌటుప్పల్

యదాద్రి భువనగిరి జిల్లా,చౌటుప్పల పట్టణ కేంద్రంలోని తంగడపల్లిలో ఉన్నటువంటి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో

శుక్రవారం నాడు బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమములో

ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు పాల్గొన్నారు.వారి చేతుల మీదుగా బడిబాట కార్యక్రమం కరపత్రాలను ఆవిష్కరించారు.

వారు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు కావాల్సిన అన్ని సౌకర్యాలను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రభుత్వ పాఠశాలలో చదివితే ఉచిత విద్యతోపాటు మధ్యాహ్న భోజనం స్కూల్ యూనిఫామ్ మంచి ఉపాధ్యాయ బృందం అన్నిటికంటే ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో చదివితే సీనియర్ ఆధ్యాపకులు ఉంటారు.ప్రవేటు పాఠశాలలో కన్నా ఎక్కువ విద్యను పొందే అవకాశం ఉంటుంది ప్రతి ఒక్కరూ వాళ్ళ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భారతి, మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం,పిఆర్టీయు అధ్యక్షులు మోట సత్తయ్య, అంగన్వాడీ టీచర్లు, అనుబంధ




సంఘాలు, ఆర్ పి లు పాల్గొన్నారు.

## దేవరకొండలో దొంగలు బీభత్సం



ప్రజా గొంతుక జూన్ 7 ప్రతినిధి:

తిరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ ఖిల్లా నల్గొండ

దేవరకొండ మండల కేంద్రంలో దొంగలు బీభత్సం సృష్టించారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గురువారం అర్ధరాత్రి దాటాక దుండగులు తాళం వేసిన ఇళ్లే టార్గెట్ చేసి చోరీలు చేశారు. గాంధీనగర్ కు చెందిన కంది జగదీశ్వర్ ఇంట్లో చొరబడి, 2తులాల బంగారం, 500 తులాల వెండి, రూ.60వేలు ఎత్తుకెళ్లారు. పోలీసులు శుక్రవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి, వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసుకొని, దర్యాప్తు చేస్తున్నారు. నల్లగొండ క్లూ టీమ్ వారు ఆధారాలు సేకరిస్తున్నారు

## కరెంట్ షాక్ తో కాడెద్దు మృతి రైతు కన్నీటి పర్యంతం

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి :



వరంగల్ జిల్లా నెక్కొండ మండల పరిధిలోని చిన్న కోర్పోల్ గ్రామం లో అన్నే బోయిన మల్లయ్య సన్నాఫ్/ చంద్రయ్య, అనే రైతు గ్రామంలోని ట్రాన్సు పర్మర్

ఎర్త్ పాస్ అవడంతో ఎద్దు మేసుకుంటూ ట్రాన్స్ఫార్మర్ వద్దకు రాగానే కరెంటు షాక్ తో అందరూ చూస్తుండగానే గిలగిల కొట్టుకుంటూ మరణించింది ఆరుగాల్ల కష్టం చేసే రైతన్న జోడెద్దు మరణించడంతో కన్నీటి పర్యంతామయ్యారు కుటుంబ సభ్యులంతా కన్నీరు మున్నారుగా విలపించారు దానితో చిన్న కొర్పోల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గంగపురి చంద్రమౌళి, కొయ్యడ రాజు గౌడ్, కొయ్యడ ఐలయ్య , చెరువు ముందు తండా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కున సోత్ శ్రీనివాస్ సంఘటన స్థలానికి చేరుకొని అన్నబోయిన మల్లయ్య కుటుంబ సభ్యులకు మనోధైర్యం నింపారు విద్యుత్తు అధికారులు ముందు జాగ్రత్తలు తీసుకొని ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు అన్నారు, రైతు నష్టానికి కారణం విద్యుత్ అధికారులేనని రైతుకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు

## పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి



ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్

బడిబాట కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ మండలం మల్కాపురం గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సమావేశం నిర్వహించి బడిబాట కమిటీలను ఏర్పాటు చేసుకోవడం జరిగింది.అదేవిధంగా గ్రామంలోని పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్ వాడికేంద్రాలలో చేర్పించాలని తల్లులకు అవగాహన కల్పించి ర్యాలీ తీయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రదానోపాధ్యాయులు శెట్టి శ్రీనివాస్,ఉపాధ్యాయులు సావిత్రి, పద్మజ,సంఘబంధం అధ్యక్షురాలు హలిమాబీ, నవనీత, అంగన్ వాడి టీచర్లు విజయలక్ష్మి,సోని,శైలజ, అంగన్ వాడి హెల్పపర్లు,యువకులు,పిల్లలు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజల గుండె చప్పుడు బీజేపీ

సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-

౨ రోజుల్లో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చే విధంగా సమిష్టిగా పనిచేస్తామని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అయిపోయిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అంతేకాదు ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీపై ఆరు నెలల్లోనే వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అక్రమంగా డబ్బులు వసూలు చేసి ఢిల్లీకి పంపిస్తుందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన అనేక హామీలను ఇంకా నెరవేర్చడం లేదని గుర్తు చేశారు. ఫ్రీ ఆర్టీసీ బస్సు హామీ తప్ప ఏదీ నెరవేర్చలేదని ఎద్దేవా చేశారు.

లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్‌లో కాంగ్రెస్ గుర్తుపై మజ్లిస్ పోటీ చేసి బీజేపీని ఓడించాలని చూసిందని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్ అన్నారు. కానీ వారు అనుకున్నది జరగలేదని వెల్లడించారు. రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల్లో ఎన్నడూ లేని విధంగా బీజేపీ అత్యధికంగా ఎనిమిది స్థానాలను కైవసం చేసుకుంది. దీంతో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్‌లకు బలమైన ప్రత్యామ్నాయంగా భారతీయ జనతా పార్టీ ఆవిర్భవించింది. రాష్ట్రంలో బీజేపీ తెలంగాణ ప్రజల గుండెచప్పుడు అయ్యి సమస్యల గురించి నిలదీస్తామని సెంట్రల్ ఫిలిం బోర్డ్ మెంబర్ ఇస్లావత్ శ్రీను నాయక్ స్పష్టం చేశారు. మరోవైపు ఇటివల ఏపీలో చంద్రబాబు నాయుడు, పురంధేశ్వరి, పవన్ కల్యాణ్ నాయకత్వంలో ఎన్డీయే కూటమి బ్రహ్మాండమైన విజయం సాధించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఈ ముగ్గురికి, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఏపీ ప్రజలకు మంచి రోజులు రానున్నాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

## బి.సి.జి. టీకా పై అవగాహన మరియు శిక్షణా కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ రాయికల్



ఈ రోజు రాయికల్ పట్టణంలోని మార్కండేయ టెంపుల్ ఫంక్షన్ హాల్ లో ఏ.ఎన్.ఎం.లకు, ఆశా కార్యకర్తలకు, అంగన్వాడీ టీచర్లకు క్షయవ్యాధి పై అవగాహన మరియు క్షయవ్యాధి నివారణ టీకా అయిన బి.సి.జి. టీకా పై శిక్షణా కార్యక్రమంను మండల వైద్యాధికారి డాక్టర్ కస్తూరి సతీష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ క్షయవ్యాధి నుండి రోగనిరోధక శక్తి కలిగించుటకు.. నిబంధనల మేరకు సూచించిన అర్హులైన పెద్దవారికి బి.సి.జి. టీకా ఇవ్వాలని తెలిపారు. ఇందుకొరకు మండలంలోని ప్రతి గ్రామంలో ఇంటింటి సర్వే నిర్వహించి బీసీజీ టీకా లబ్ధిదారులను గుర్తించి లిస్ట్ సిద్ధం చేయాలని సూచించారు. కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు గుర్తించిన పెద్ద వారికి మాత్రమే బీసీజీ టీకా వేయటం జరుగుతుందని తెలిపారు. బీసీజీ టీకా వల్ల పెద్దలలో సైతం క్షయవ్యాధి రాకుండా కాపాడవచ్చునని వివరించారు. ముఖ్యంగా క్షయ(టిబి) రావడానికి అధిక ప్రమాదం ఉన్న వ్యక్తులకు బి.సి.జి. టీకా చాలా ఉపయోగపడుతుందని, కావున ప్రజలందరూ ఇట్టి సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో మండల విస్తీర్ణతాధికారి ఎం.శ్రీనివాస్ ఆరోగ్య పర్యవేక్షకులు టి.శ్రీధర్ ఎం ఎల్ హెచ్ పి లు డాక్టర్ వినోద్ కుమార్, రాహుల్, ఝాన్సీ, మౌనిక గార్లు, ఐసీడీసీ సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్ భూమయ్య, డి ఈ ఓ పవన్ ఏఎన్ఎంలు , ఏ డబ్ల్యు టి ఎస్ లు ఆశాకార్యకర్తలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్, బీజేపీ అధర్మ

# యుద్ధానికి తెర లేపినా మా బలం పెరిగింది

**– టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి**

**ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-**

అసెంబ్లీ ఎన్నికల్లో వచ్చిన ఓట్ల కంటే కాంగ్రెస్‌కు ఎక్కువ వచ్చాయని, బీఆర్ఎస్.. బీజేపీ అధర్మ యుద్ధానికి తెర లేపినా మా బలం పెరిగిందని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు.కంటోన్మెంట్ సీటు కూడా గెలిచామని, ప్రజల కోసం పని చేస్తోంది ప్రభుత్వమన్నారు. బీజేపీ నేతలు నోరుంది కదా అని నోరు పారేసుకోవద్దని, బీజేపీ ది బలుపు కాదు వాపు అని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎప్పుడైనా బీజేపీ ఓటు బ్యాంకు పెరుగుతుందని, 2019 లో కూడా ఇట్లనే మాట్లాడారు కన్ను మిన్ను కానకుండా మాట్లాడారన్నారు. రాష్ట్రంలో ఎన్నికల కోడ్ ముగిసిన నేపథ్యంలో సీఎం రిలీఫ్ ఫండ్ పునరుద్ధరణ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అంతేకాకుండా.. నూతన ప్రభుత్వం ఏర్పాటు తర్వాత ఎలక్షన్ కోడ్ కారణంగా వేలాది సీఎంఆర్ఎఫ్ లు నిలచిపోయాయని, గత ప్రభుత్వంలో జారీ చేసి మధ్యలో నిలిపివేసిన సుమారు 60 వేల సీఎం ఆర్ఎఫ్ లను లబ్ధిదారులకు ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేవించనట్లు ఆమె తెలిపారు. ఒకట్రెండు రోజుల్లో బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ ప్రభుత్వం చేయనుందని, మోడీ.. రాములవారి పేరు.. కేసీఆర్ సపోర్ట్ తో బీజేపీ కి వచ్చిన ఓటు 35 శాతం అని ఆమె అన్నారు. వాపు చూసి బలుపు అనుకోకండని, కేసీఆర్ సారథ్యంలో బీఆర్ఎస్ పార్టీ కుప్పకూలిందన్నారు. పార్టీ అధ్యక్షుడుని మార్చుకోండని ఆమె అన్నారు. కేసీఆర్.. కేటీఆర్ నాయకత్వంలో పార్టీ పూర్తిగా దెబ్బతిన్నదని, దళితున్నో.. బీసీ నో అధ్యక్షుడు గా పెట్టుకోండన్నారు. అహంకారంతో విర్రవీగే ఏ నాయకుడు అయినా కర్రుకాల్చి వాత



పెడతారు జనం అని, ఇక్కడ కేసీఆర్.. జగన్ లకు దారుణ శిక్ష వేశారు ప్రజలు అని ఆమె వ్యాఖ్యానించారు. మోడీ ఇష్టారాజ్యంగా పార్టీలను కూల్చుతూ.. సీబీఐ.. ఈడీలను వాడుతూ వచ్చినందుకు బీజేపీకి గుణపాఠం చెప్పారని టీపీసీసీ స్టేట్ సెక్రెటరీ కుంట్ల మంజురెడ్డి అన్నారు.

## ఆత్మీయ సమ్మేళనం



**ప్రజా గొంతుక న్యూస్ రాయికల్**

జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భూపతిపూర్ లో 2011-12 పూర్వ పదవ తరగతి విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో తమ చిన్ననాటి పాఠశాల గుర్తులను జ్ఞాపకం చేసుకున్నారు. తదనంతరం తమకు విద్యను అందించిన గురువులను ఘనంగా సన్మానించారు. అప్పటి ఉపాధ్యాయులు తమ విద్యార్థుల అనుబంధాలను గుర్తుచేసుకుంటూ తమ సంతోషాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీపతి రాఘవులు, డిగ్రీ అసిస్టెంట్ ప్రొఫెసర్ పడాల తిరుపతి,ఉపాధ్యాయులు భూపతిరావు, రాజేందర్, రమేష్, కోటేశ్వర్ రావు, చిన్నయ్య, శేఖర్, శ్రీను, రాజేంద్రప్రసాద్, జగన్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వాడుకోవాలి



**పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి**

**కుల్కచర్ల, ప్రజా గొంతుక న్యూస్ :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి గ్రామ ప్రజలకు మిషన్ భగీరథ నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మిషన్ భగీరథ నల్లాలకు చెర్రలు ఎవరైనా తొలగించినట్లు ఉంటే వాటిని వెంటనే కచ్చితంగా అమర్చవలెనని తెలిపారు.లేనిచో గ్రామ పంచాయతీ తరుపున వెయ్యి రూపాయలు జరిమానా విధించబడునని హెచ్చరించారు. ముందే ప్రజలకు వానకాలం దృష్ట్యా నీటి సమస్యలు టాలెత్తకుండా తగిన జాగ్రత్తలు పాటిస్తూ వచ్చిన మంచి నీటిని రుధాగా పోకుండా ఉపయోగించుకోవాలి అన్నారు.ముఖ్యంగా ఇలాంటి పరిస్థితిలో మిషన్ భగీరథ నీళ్లను గ్రామ ప్రజలు పొదుపుగా వాడవలెనని,ప్రతి నల్లాకు ఆన్ ఆఫ్ అమర్చ వలెనని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ఉన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లల్ని చదివించాలి. డీఈఓ మాధవి.

**ప్రజా గొంతుక న్యూస్/కాల్వ శ్రీరాంపూర్**

ప్రభుత్వ పాఠశాలల్లో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని

ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని పెద్దపల్లి డీఈఓ డి. మాధవి కోరారు. శుక్రవారం ఆమె కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఎంపీపీ, జడ్పిటిసి, ఎంపీడీవో, ఎంఈఓ, ఎంఎన్ఓలతో కలిసి కాలినడకన ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఫ్లెక్సీలతో గ్రామ వీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. పిల్లల తల్లిదండ్రులకు కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ విద్యా సౌకర్యాలను వివరించారు. అనంతరం ఎస్సీ కాలనీ ఆంగ్ల మాధ్యమ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకుల చేత శాస్త్రీయ విద్యా విధానంలో బోధన చేయిస్తున్నామని, బడీడు కలిగిన పిల్లల్ని అంగన్వాడి కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని డీఈఓ కోరారు. పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడాలని, ఫీజుల రూపంలో చెల్లించే డబ్బును పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, దానికి ఉదాహరణ తామేనన్నారు. అన్ని హంగులతో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి, ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను పొందాలని పిల్లల తల్లిదండ్రుల్ని డీఈఓ కోరారు. తర్వాత ఎంపీపీ, జడ్పీటీసీలు నూనేటి సంపత్ యాదవ్, వంగల తిరుపతి రెడ్డిలు మాట్లాడుతూ ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ పాఠశాలల్ని అందంగా, ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు చదువులో అత్యుత్తమ ఫలితాలు సాధిస్తున్నారన్నారు. ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందన్నారు. ఎంఈఓ టి. సురేందర్ కుమార్, ఎంఎన్ఓ సిరిమల్ల మహేష్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు ప్రజల సొమ్ముతో నడుస్తున్నాయని, గ్రామంలోని బడీడు పిల్లలందరినీ సమీపంలోని అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని తల్లిదండ్రుల్ని





కోరారు. కార్యక్రమంలో కాల్వ శ్రీరాంపూర్ స్పెషల్ ఆఫీసర్ గోవర్ధన్, గ్రామ కార్యదర్శి శ్రీకాంత్, ప్రధానోపాధ్యాయులు నరేడ్ల సునీత, ఈర్ల సమ్మయ్య, అల్లూరి రవీందర్, ఏపీఎం కనుకయ్య, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు, సీఆర్పీలు, ఎమ్మార్సీ సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, ఐకెపి సీసీలు, వివో అధ్యక్షులు, మహిళా సంఘాల సభ్యులు, మధ్యాహ్న భోజన వర్కర్లు, విద్యార్థినీ, విద్యార్థులు, పిల్లల తల్లిదండ్రులు, గ్రామస్తులు, పలువురు పాల్గొన్నారు.

## ఎం ఎల్ సి గా.తీన్మార్ మల్లన్న విజయం సాధించడం.పట్ల హర్షం



**-తెలంగాణ ఉద్యమకారుల ఫోరం**

**భువనగిరి జూన్ 7 ప్రజా గొంతుక ప్రతినిధి :**

ఎం ఎల్ సి ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్న విజయం సాధించడం.పట్ల తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్ వలిగొండ మండల అధ్యక్షులు మారగోని శ్రీనివాస్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తులు రాజకీయాలలో తీన్మార్ మల్లన్న లాంటి వ్యక్తులు.అవసరం కాబట్టి పట్టభద్రులు ఆయనకు అవకాశం ఇచ్చారన్నారు మల్లన్న గెలుపు కోసం తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మద్దతు పలికి గెలుపులో భాగస్వామ్యం అయినందుకు సంతోషిస్తున్నామని వారన్నారు. తీన్మార్ మల్లన్న ను. తెలంగాణ ఉద్యమకారుల ఫోరం కల్వబోతున్నట్లు తెలిపారు.

# గ్రూప్1 ప్రీమినరి పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి



**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ .......**

**ప్రజా గొంతుక వనపర్తి జిల్లా**

వనపర్తి జిల్లా కేంద్రంలోని

గ్రూప్1 ప్రీమినరి పరీక్ష నిర్వహణలో నీయమ నిబంధనలను పాటిస్తూ 100% పకడ్బందీగా నిర్వహించాలి- వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ జూన్ 9న ఆదివారం నాడు జరిగే గ్రూప్1 ప్రిలిమినరీ పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు ఉదయం 9 గంటల నుండి 10 బట్టల లోపు పరీక్ష కేంద్రంలో హాజరుకావాలని వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందన్ పవర్ తెలియజేశారు.. గ్రూప్ 1 పరీక్షల నిర్వహణ పై శుక్రవారం ఉదయం అదనపు లోకల్ బాడీస్ కలెక్టర్ సంచిత్ గంగ్వార్ కలిసి రూట్ ఆఫీసర్లు. ఫ్లైయింగ్ స్క్వాడ్. డిపార్ట్మెంట్ ఆఫీసర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన



ప్రసంగిస్తూ గ్రూప్1 ప్రిలిమీనరి పరీక్ష నిర్వహణ కు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా ఇచ్చిన నియామక నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని ఆదేశించారు. 10 గంటల తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్ష కేంద్రాల్లో అనుమతి లేదని స్పష్టంగా వివరించారు. ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను పరీక్ష కేంద్రాల్లో అనుమతించాలని 10 గంటలకు గేట్లు మూసివేయాలని ఆయన అన్నారు అదేవిధంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..

వీధుల పట్ల నిర్లక్ష్యం చేస్తేమాత్రం చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. చిత్రంలో వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్. వనపర్తి జిల్లా లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్. వనపర్తి జిల్లా మీడియా పౌర సమాచార అధికారి సీతారాం నాయక్. వనపర్తి జిల్లా కలెక్టర్ సిసి కిరణ్ కుమార్ రెడ్డి. రూట్ ఆఫీసర్లు. డిపార్ట్మెంట్ ఆఫీసర్లు. ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది. తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీ, పిఎంపీ వైద్యుల బతుకు బండి సాగే దిశగా



**- దండేపల్లి మండలాధ్యక్షులు లక్ష్మణ్ పిలుపు**

ప్రజా గొంతుక న్యూస్, మంచిర్యాల నియోజకవర్గం, దండేపల్లి: తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వెల్ఫేర్ అసోసియేషన్ మంచిర్యాల జిల్లా దండేపల్లి ఆర్ఎంపి, పిఎంపి మండల అధ్యక్షులు లక్ష్మణ్ మాట్లాడుతూ ఆర్ఎంపీ, పీఎంపీ ల బతుకు ప్రశ్నార్ధకరంగా మారిందని, మన జీవన విధానం ఎలా తయారయ్యిందంటే దిన దిన గండం నూరేళ్ల ఆయుషులాగా అయిపోయింది. ఇప్పుడు మనం మన ముందున్న సవాళ్లను ఆర్ఎంపి, పిఎంపీలు అందరూ కలిసికట్టుగా ఒకే తాటిగా ఉండి ఆ సంఘం, ఈ సంఘం అని తేడాలేకుండా అన్ని సంఘాలు ఏకమై ఒక జేఏసీగా మారి మన భవిష్యత్తు ప్రణాళిక కార్యక్రమం గురించి ఆలోచించి ముందుకు సాగిపోతూ...... అంతేకానీ మన జిల్లా వ్యవస్థ నమ్ముకుంటే దున్నపోతు మీద వాన పడ్డట్టు వ్యవహరిస్తుంది వాళ్లను మనం పట్టుకొని అనగా, కుక్కని పట్టుకుని గోదావరి ఈదినట్టు గా ఉన్నది. వారు ఇకనైనా ముందుకొచ్చి జిల్లా యంత్రాంగం కార్యచరణ దిశగా ముందుకెళ్లాలని కోరుతున్నాం అని లక్ష్మణ్ అన్నారు.

# డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలను పరిష్కరించాలి

**జెడ్పీ చైర్మన్ కు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**

ప్రజా గొంతుక వనపర్తి జిల్లా.....

-వనపర్తి పట్టణంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీలో మిషన్ భగీరథ మంచినీటి సమస్య పరిష్కారానికి, సెప్టిక్ ట్యాంక్ నిర్మాణానికి జిల్లా పరిషత్ నుండి నిధులు మంజూరు చేయాలని డబుల్ బెడ్రూం కాలనీవాసులు జడ్పీ చైర్మన్ ఆర్.లోక్ నాథ్ రెడ్డికి వినతి పత్రాన్ని అందించారు. శుక్రవారం జిల్లా పరిషత్ కార్యాలయానికి కాలనీవాసులు వెళ్లి చైర్మన్ దృష్టికి డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను వివరించారు. కాలనీలో కొన్ని బ్లాకులకు మాత్రమే మిషన్ భగీరథ మంచినీటి సౌకర్యం ఉందని, మిగతా బ్లాక్ లకు మంచినీటి సౌకర్యం లేక ప్రజలు నిత్యం ఇబ్బందులు పడుతున్నారని, సిసి రోడ్లు, వీధిలైట్ల సమస్య ఉందని చెప్పారు. సెప్టిక్ ట్యాంక్ లేక బహిర్భూమికి పొలాల్లోకి వెళ్తున్నారని, రాత్రి సమయాల్లో ప్రజలు



ఇబ్బందులు పడుతున్నారని చైర్మన్ దృష్టికి తెచ్చారు. లబ్ధిదారులకు డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిన మంచినీటి సౌకర్యం, డ్రైనేజీ సమస్య ఉండడంతో లబ్ధిదారులు డబుల్ బెడ్రూం కాలనీకి రావడం లేదని, వనపర్తి పట్టణంలోనే అద్దెకు ఉంటూ ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. జెడ్పీ నిధులు కేటాయించి మిషన్ భగీరథ పనులు, సెప్టిక్ ట్యాంక్ పనులు ప్రారంభించి కాలనీ సమస్యలు పరిష్కరించాలని జెడ్పీ చైర్మన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు సుధాకర్ రెడ్డి, మండ్ల రాజు, సాయిలీల, మునీరుద్దీన్, శ్రీనివాసులు, వినోద్, గౌడ్, రాజేశ్వరి, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

## బి ఏ ఎస్ స్కీం కింద ప్రైవేటు పాఠశాలలో అడ్మిషన్స్ ఇప్పించాలి.







బి ఏ ఎస్ సీట్లు కేటాయించని స్కూల్ లపై
చర్యలు తీసుకోవాలి డీఈఓ ఆఫీస్ ముందు కే వీ పీ ఎస్ ధర్నా

ప్రజా గొంతుక ప్రతినిధి// షేక్ షాకీర్ //నల్లగొండ జిల్లా

రాష్ట్ర ప్రభుత్వం ఉన్నత విద్యను అందించడానికి బెస్ట్ అవైలబుల్ స్కీం క్రింద దళిత గిరిజన విద్యార్థులకు ఫీజులు చెల్లిస్తూ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులను చదివిస్తున్నారని కానీ బిఏఎస్ స్కీం కింద సీట్లు కేటాయించని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం(కేవిపిఎస్ )జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొండేటి శ్రీను,పాలడుగు నాగార్జున డిమాండ్ చేశారు. ఈరోజు కెవిపిఎస్ ఆధ్వర్యంలో నల్లగొండ డిఇఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వ సౌకర్యాలు పొందుతూ దళిత గిరిజన విద్యార్థులకు సీట్లు కేటాయించకపోవడం ఏమిటని ప్రశ్నించారు. అధిక ఫీజులు ఎయిడెడ్ పాఠశాలలో ప్రభుత్వ జీతాలు పొందుతూ మళ్లీ విద్యార్థుల నుండి ఫీజులు వసూలు చేయడం ఏమిటని ప్రశ్నించారు.వసూలు చేయడం అన్యాయం అన్నారు.నల్లగొండలో సెయింట్ ఆల్ఫోన్సెస్,లిటిల్ ఫ్లవర్, నల్లగొండ పబ్లిక స్కూల్, నారాయణ స్కూల్, ఎంవీఆర్, ఎస్పిఆర్,ఏకలవ్య, లాంటి స్కూళ్లలో తప్పక అడ్మిషన్స్ ఇవ్వాలని కోరారు. అడ్మిషన్స్ నిరాకరిస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ గౌరవ హరిచందన దాసరి ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ప్రైవేటు పాఠశాలలో నిమ్న జాతుల పిల్లలకు సీట్లు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యజమాన్యం తన ఇష్టానుసారంగా నడుపుతున్నారని అత్యధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అన్నారు.సీట్ల కేటాయింపులు ఇవ్వని పాఠశాలల ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవిపియస్ జిల్లా ఆఫీసు బేరర్స్ బొట్టు శివకుమార్,కోడి రెక్క మల్లన్న,పెరిక విజయ్ కుమార్,బొల్లు రవీందర్, ఉంటే పాక కృష్ణ,కోడి రెక్క రాధిక,పెరికే విజయకుమార్,జిల్లా కమిటీ సభ్యులు బొడ్డు బాబురావు,దంతాల నాగార్జున, పెరికే మల్లయ్య, దేవయ్య,అచ్చాలు, పెరికే మల్లయ్య, శివలింగం. తదితరులు పాల్గొన్నారు..

## పెద్దపల్లి జిల్లా మంథనిలో బడిబాట కార్యక్రమం





ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7

పెద్దపల్లి జిల్లా మంథని మండలం అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశా లలో ఈరోజు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ వార్డ్ లో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ మండల సుగుణ ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యులు హాజరై ప్రారంభిం చారు.బడిబాట కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ప్రతిజ్ఞ చేశారు.వార్డ్ లో ఉన్న బడీ ఈడు పిల్లలను అంగన్వాడి. స్కూల్లో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో మానవహారం నిర్వహించారు. ఈరోజు అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు, మండల సుగుణ,ఆయా రాజేశ్వరి, ఆశ కార్యకర్త బొడ్డెల్ల రాధ,మహిళా సంఘాల సభ్యులు, పీక సరిత, కాచర్ల కళావతి, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా మంథనిలో బడిబాట కార్యక్రమం




ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7

పెద్దపల్లి జిల్లా మంథని మండలం అంబేద్కర్ నగర్ లోని అంగన్వాడి పాఠశా లలో ఈరోజు బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ నగర్ వార్డ్ లో మొదటి రోజు బడిబాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ మండల సుగుణ ఆధ్వర్యంలో స్కూల్ కమిటీ సభ్యులు హాజరై ప్రారంభిం చారు.బడిబాట కార్యక్రమం సందర్భంగా మొదటి రోజు ప్రతిజ్ఞ చేశారు.వార్డ్ లో ఉన్న బడీ ఈడు పిల్లలను అంగన్వాడి. స్కూల్లో చేర్పించాలని అన్నారు. ఈ సందర్భంగా మహిళలతో మానవహారం నిర్వహించారు. ఈరోజు అంబేద్కర్ నగర్ లో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు, మండల సుగుణ,ఆయా రాజేశ్వరి, ఆశ కార్యకర్త బొడ్డెల్ల రాధ,మహిళా సంఘాల సభ్యులు, పీక సరిత, కాచర్ల కళావతి, అంగన్వాడి స్కూల్ పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించినందుకు ధన్యవాదాలు

ప్రజా గొంతుక న్యూస్ గండీడ్ జూన్ 7

మహబూబ్నగర్ జిల్లా గండీడ్

చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా శ్రీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి గారిని , మా సారథ్యం లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఆశీర్వదించి పరిగి నియోజకవర్గం నుండి గతంలో యెన్నడు లేని విధంగా అంటే, 6 నెలల ముందు అసెంబ్లీ ఎన్నికల్లో 16,000 వేల నుండి 2024 లో ఇప్పుడు జరిగిన పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి మొదటి సారిగా 73,000 వేల పైచిలుకు అత్యధిక ఓట్లు వేసి కాంగ్రెస్ అధికార పార్టీ కంటే దాదాపుగా భారతీయ జనతా పార్టీకి 2,000 వేలు పైచిలుకు మెజార్టీ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి గారికి రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప గారికి కరణం ప్రహ్లాద రావు గారికి ఘనపూర్ వెంకటయ్య గారికి ఏవి రాములు గారికి గిరిమోని శ్రీనివాస్ గారికి రవి గౌడ్



గారికి పరిగి నియోజకవర్గంలోని జిల్లా నాయకులకు సీనియర్ అసెంబ్లీ కో కన్వీనర్ శంకర్ నాయక్ గండేడ్ మండలం బిజెపి మండల అధ్యక్షులు విజయ్ కుమార్ రెడ్డి జిల్లా మహిళా మోర్చా జనరల్ సెక్రెటరీ సౌమ్య రెడ్డి గారు నాయకులకు గ్రామాలలోని బీజేపీ యువకులకు వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా ప్రతీ ఒక్క ఓటరు మహాశయులకు పేరు పేరున ,నా పాదాభివందనం.. మీ ఆశీర్వాదం ఇకపై ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ పై ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ, మమ్మల్ని నమ్ముకున్న ప్రతీ ఒక్క కార్యకర్త కు ఓటర్లకు ఎ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తాం.. మీ హక్కుల కోసం మేము పోరాడుతు సదా మీ సేవలో ఉంటామని మీ మిట్ట పరమేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగి నియోజకవర్గం, వికారాబాద్ జిల్లా.

# కొత్తపల్లి ఆశ్రమ పాఠశాలలో రెండవ రోజు బడిబాట

ఆశ్రమ పాఠశాలలోనే మీ పిల్లల బంగారు భవిష్యత్తు
గత 5సం"రాల నుంచి మండల టాపర్లు మా పాఠశాల విద్యార్థులే
ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల కొత్తపల్లిలో మీ పిల్లల్ని చదివించాలి
పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలచందర్

కుల్కచర్ల,ప్రజా గొంతుక (ఘంటసాల):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల ఉమ్మడి చౌడాపూర్ మండలంలోని కొత్తపల్లి ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.బాలచందర్ ఆధ్వర్యంలో రెండవ రోజు ప్రొపెసర్ ఆచార్య జయ శంకర్ బడిబాట కార్యక్రమాన్ని పాఠశాల అధ్యాపకులతో కలిసి నిర్వహించినారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాలలో సకల సౌకర్యాలతో పాటు ఉచిత నాణ్యమైన విద్యను అందిస్తున్నామని అన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన పిల్లల తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లోనే చదివించాలని తెలిపారు.శుక్రవారం చౌడాపూర్ మండల కేంద్రంలోని చెంచు,ఎస్సీ కాలనీలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రచారం చేశామన్నారు. బడిబాట ఫ్లెక్సీలతో గ్రామ వీధుల్లో మా అధ్యాపకులు బడిబాట నిర్వహించారు.అదేవిధంగా పిల్లల తల్లిదండ్రులకు పాఠశాల హాస్టల్ సౌకర్యాలతో కూడిన కరపత్రాలు అందిస్తూ ప్రభుత్వ ఆశ్రమ విద్యా, క్రీడా సౌకర్యాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత, అనుభవం కలిగిన అధ్యాపకుల చేత శాస్త్రీయ విద్యా విధానంలో బోధన చేయిస్తున్నామని అన్నారు.బడీడు పిల్లల్ని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో చేర్పించాలని కోరారు.పిల్లల తల్లిదండ్రులు ప్రైవేట్ పాఠశాలలపై మోజు వీడాలని, ఫీజుల రూపంలో చెల్లించే డబ్బును పిల్లల పేరు మీద ఫిక్స్ డిపాజిట్ చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారంతా ఉన్నత స్థానాల్లో స్థిరపడ్డారని, దానికి ఉదాహరణ తామేనన్నారు.అన్ని హంగులతో ఉన్న హాస్టల్ వసతులు ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో మీ పిల్లల్ని చేర్పించి, ఉచితంగా నాణ్యమైన విద్యా సౌకర్యాలను పొందాలని పిల్లల తల్లిదండ్రుల్ని




కోరారు. ప్రతి ఏటా కోట్లాది రూపాయల వ్యయంతో ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్ని అందంగా,ఆకర్షణీయంగా తయారు చేస్తున్నారని, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయినీ,ఉపాధ్యాయులు చదువులో అత్యుత్తమ ఫలితాలు గత 5 సం " రాల నుండి మా పాఠశాల విద్యార్థులే సాధిస్తున్నారని అన్నారు.ఉన్న ఊరు కన్నతల్లి లాంటి ప్రభుత్వ ఆశ్రమ పాఠశాలల్లో పిల్లల్ని చేర్పించి వాటిని బలోపేతం చేయాల్సిన గురుతర బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.వారంలో 2 రోజులు గుడ్డు,అరటి పండ్లు, మంచి భోజనం ఉంటుందని పేర్కొన్నారు. విద్యార్థుల పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోని స్టడీ అవర్, స్లిప్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహించడం జరుగుతుందని అన్నారు. రెండు జతల యూనిపామ్, షూజ్, చెప్పులు, దుప్పట్లు, కార్పెట్లు, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్కులు ప్రభుత్వమే అందిస్తుందని తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గోపాల్, రాజు, హరిప్రసాద్, పాండు, మోహన్, బాల్ రాజు,ఘంటసాల పెంటయ్య, హన్మ్య, పురుషోతం, బాల్య, రాజా, రాము ఉన్నారు.

# గ్రూప్ -1 పరీక్షకై కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

– వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

ప్రజా గొంతుక ప్రతినిధి/వరంగల్:

జూన్ 9వ తేదీ ఆదివారం రోజున జరుగనున్న గ్రూప్ %–×% ప్రిలిమినరీ పరీక్షకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వెల్లడించారు.ఈ పరీక్ష నిర్వహణ పై పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.జి.పి.యస్.సి.) ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్రూప్ %–×% ప్రిలిమినరీ పరీక్షకు పోలీసు శాఖ తరపున్న అన్నిరకాల భద్రత పరమైన ఏర్పాట్లు చేసినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ వివరించారు.వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 76 సెంటర్లలో 35 వేల మంది అభ్యర్థులు హాజరువుతున్న గ్రూప్ – 1 ప్రిలిమినరీ పరీక్షకు అభ్యర్థులు ఉదయం 10 లోపు పరీక్ష కేంద్రానికి హాజర్ కావల్సిఉంటుందని,ఒక్క నిమిషం ఆలస్యమయిన పరీక్ష కేంద్రంలోని అనుమతించబడదని. బయోమెట్రిక్ విధానం ద్వారా అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని,అభ్యర్థులు బయోమెట్రిక్,వెరిఫికేషన్ సిబ్బందికి సహకరించవలసిందిగా సిపి సూచించారు.పరీక్షను సజావుగా నిర్వహించేందుకు పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 6 గంటల నుండి 144 సెక్షన్ అమలు వుంటుందని,కావున ఎవరైనా పోలీస్ అధికారుల అనుమతి లేకుండా సభలు సమావేశాలు,ర్యాలీ నిర్వహించడం నేరమని,ఎవరైనా ఉత్తర్వులు అతిక్రమిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తప్పవని పోలీస్ కమిషనర్ తెలిపారు.ఈ సందర్బంగా పోలీస్ కమిషనర్ అభ్యర్థులకు పలుసూచనలు చేశారు.

అభ్యర్ధులకు సూచనలు.....

పరీక్ష రోజున ఉదయం 9 గంటల నుండి అభ్యర్థులను ఎగ్జామ్ హాల్ లోనికి అనుమతి ఇస్తారని,10 గంటలకు ఎగ్జామ్ సెంటర్ గెట్ మూసివేయడం జరుగుతుందని, 10 గంటల తర్వాత ఒక సెకండ్ ఆలస్యంగా వచ్చిన ఎవ్వరిని లోపలికి అనుమతించడం జరగదు.

౨ ఎగ్జామ్ కు వచ్చిన అభ్యర్థులు హాల్ టికెట్ నందున్న నియమనిబంధనలు తప్పకుండా పాటించాలన్నారు.

అభ్యర్థులు హాల్ టికెట్ తో పాటు ఒక కలర్ ఫోటో,ఒరిజినల్ ఆధార్ కార్డు/ డ్రైవింగ్ లైసెన్స్/ఉద్యోగి గుర్తింపు కార్డ్/ఓటర్ గుర్తింపు కార్డ్ ఏదైనా ఒకటి తప్పనిసరిగా తీసుకొని రావాల్సి ఉంటుందని అన్నారు.

–హాల్ టికెట్ నందు ఫోటో సరిగ్గా కనిపించకపోయినట్లైతే 3–కలర్ ఫోటోలు తీసుకొని, హాల్ టికెట్ పై గెజిటెడ్ అధికారి సంతకం చేయించుకొని రావలసి ఉంటుంది.

– అభ్యర్థులు తమకు కేటాయించిన పరీక్ష కేంద్రాన్ని ముందస్తుగా చూకున్నట్లైతే, పరీక్ష రోజు పరీక్ష కేంద్రానికి సులువుగా చేరుకోవచ్చు.

ఎగ్జామ్ రాయడానికి (బబ్లింగ్) బ్లాక్ లేదా బ్లూ బాల్ పెన్ను మాత్రమే



అనుమతిస్తారని అన్నారు.

ఎగ్జామ్స్ హాల్ లోనికి మొబైల్ ఫోన్స్,స్మార్ట్ వాచ్, కాలిక్యులేటర్స్,వైట్ పేపర్స్,పెన్ డ్రైవ్స్, టాబ్లెట్స్,షూస్, హియరింగ్ సొల్యూషన్స్ సంబంధించిన గాడ్జెట్స్ అనుమతించడం జరగదన్నారు.ఎగ్జామ్ పూర్తి అయిన తర్వాత ఒంటిగంట వరకు ఎవ్వరిని బయటకు పంపడం జరగదని, అభ్యర్థులు ఎగ్జామ్ రాసిన తర్వాత ప్రశ్నాపత్రం తమతో పాటు తీసుకు వెళ్ళడానికి వీలు ఉంటుంది అన్నారు.అభ్యర్థులు ఎవరైనా మాల్ ప్రాక్టీస్,మాస్ కాపింగ్ చేసినట్లు తేలితే చట్ట రిత్య కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ కమిషనర్ తెలిపారు.

# తండాలలో గూడాలలో బడిబాట కార్యక్రమం

–హెచ్ఎం హరిచంద్ర ఆధ్వర్యంలో

ప్రజా గొంతుక న్యూస్ దోమ ప్రతినిధి కృష్ణ యాదవ్

ఈ రోజు బడి బాటలో భాగంగా జడ్పీహెచ్ఎస్ కిష్టాపూర్ కాంప్లెక్స్ పరిధి లోనిపీస్ పిఎస్ పెద్ద తండా, పిఎస్ బ్రహ్మాణ్.పిఎస్ పీర్లగుట్ట తండా పాఠశాలలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో దోమ మండల ఎం ఈ ఓ హరించంద్ర ముఖ్య అతిథిగా పాల్గొని మండలం లో ఉన్న అన్ని ఊర్లలో ఉన్న విద్యార్థులందరు ప్రభుత్వ పాఠశాలలోనే చదవాలి ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా పాఠ్యపుస్తకాలు నోట్ బుక్కులు యూనిఫామ్ ఇవ్వడం తో పాటు మధ్యాహ్నం రుచికరమైన భోజనం వారానికి మూడు సార్లు గుడ్లు రాగి జావా తో పాటు నాణ్యమైన విద్యను ఇవ్వడం జరుగుతుంది అమ్మ ఆదర్శ పాఠశాలలో భాగంగా అన్ని పాఠశాలల్లో ఎలక్ట్రికల్ వర్క్, టాయిలెట్స్, మేజర్ మైనర్ రిపెట్స్ మంచి నీటి సౌకర్యం కల్పించడం జరిగింది అన్నారు ఈ బడిబాట కార్యక్రమంలో కిష్టాపూర్ కాంప్లెక్స్ హెచ్ఎం లాల్య నాయక్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ,చెర్మాన్ లు అంగన్వాడీ టీచర్లు ,మ్యాజిక్ బస్ టీచర్లు, పాల్గొన్నారు...



# సుందిళ్ల బ్యారేజ్ లను సందర్శించిన మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7

నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి నివేదించాం ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల సందర్శించలేకపోయాం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన తర్వాత భారత దేశంలోనే డ్యామ్లకు బ్యారేజీలకు సంబంధించి అత్యంత నైపుణ్యం ఉన్న బాడీ గా పార్లమెంట్లో చట్టం చేసిన నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ కి ఈ పని అప్పగించడం జరిగిందని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి తెలిపారు. మేడిగడ్డ అన్నారం సుందిళ్ల మూడు డామేజ్ లను పరిశీలించాలని ఎంత మేరకు నష్టం జరిగింది ఏ స్థాయిలో నష్టం జరిగింది పరిశీలించాలని కోరడం జరిగిందన్నారు ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ వారు ప్రాథమిక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా ఈ మూడు బ్యారేజీల్లో ఏమి చేయాలో వివిధ కార్యక్రమాలు లిస్ట్ అవుట్ చేసినట్లు ఆయన వెల్లడించారు. అలాగే కొన్ని టెస్టులు కూడా చేయాలని వాళ్ళు తెలపడం జరిగిందన్నారు.. నేషనల్ డ్యామ్ అథారిటీ కి మూడు బ్యారేజీల రక్షణ కొరకు అలాగే పునరుద్ధరణ కొరకు మూడు ఏజెన్సీలకు పని అప్పగించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందువల్ల రాలేకపోయానని, ఈరోజు కోడ్ ఎత్తివేయడంతో సందర్శించినట్లు చెప్పారు. ఈరోజు అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల బ్యారేజ్లను సందర్శించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇంజనీరింగ్ శాఖ అధికారులు, సంబంధిత ఏజెన్సీలకు వివరించడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఈ మూడు డ్యాములకు పరిశీలించడానికి సంబంధించి సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ గోష్ కమిటీ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పనులు వెంటనే పూర్తి చేయడానికి నవయుగ ఏజెన్సీకి ఆదేశాలు జారీ చేసినట్లు ఆయన తెలిపారు. మంత్రి వెంట సంబంధిత శాఖ అధికారులు, ఏజెన్సీల




యజమానులు పాల్గొన్నారు. పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతించారు. గోదావరిఖని ఏసిపి మడత రమేష్ బందోబస్తు నిర్వహించారు. మంత్రితో పాటు ఈ కార్యక్రమంలో మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పెంద్రి రమాదేవి, కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శశిభూషణ్ కాచే, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, కిసాన్ సెల్ జిల్లా కన్వీనర్ ముస్కుల సురేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు అజీమ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## బ్యారేజీల బ్యాక్ వాటర్ తో మునిగిపోతున్న గ్రామాలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించాలి



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7

నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డిని కోరిన

కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వేంనూరి ప్రభాకర్ రెడ్డి

మంథని నియోజకవర్గంలోని కాళేశ్వరం ప్రాజెక్టు అన్నారం బ్యారేజి నీ పరిశీలించడానికి వచ్చిన నీటిపారుదల మంత్రి ఉత్తంకుమార్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ పార్టీ నాయకులు. అన్నారం. గుండ్రాత్ పల్లీ. మల్లారం. గంగాపూరి. దామరకుంట .గ్రామాల ప్రజలు అన్నారం బ్యాక్ వాటర్ తో పంటలు పొలాలు రైతులు పడుతున్న ఇబ్బందులను మరియు భూములు తీసుకొని నష్ట పరిహారం చెల్లించలేదని అంతేకాకుండా గుండ్రాక్ పెల్లి గ్రామానికి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ప్రకటించి గ్రామాన్ని వేరే చోటుకు తరలించాలని గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి కి వివరిస్తు వినతి పత్రం స్వయంగా అందించిన కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునురి ప్రభాకర్ రెడ్డి

## మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని సత్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్



ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7

అన్నారం, మేడిగడ్డ, సుందిళ్ల ప్రాజెక్టుల మరమ్మతు పనుల్లో భాగంగా మంథని మండలం సుందిళ్ల పార్వతి బ్యారేజీ సందర్శనకు వచ్చిన నీటి పారుదల శాఖ మాత్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ఎలక్షన్ కమిటీ మెంబర్ శశిభూషణ్ కాచే, మంథని మున్సిపల్ చైర్పర్సన్ పెంద్రు రమ-సురేష్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి ఊదరి శంకర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అజీంఖాన్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎరుకల ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపి వైద్యానికి చట్టబద్ధత కల్పించాలి.సాయన్న



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

టీఎస్ ఐఎంఏ బృందాల తనిఖీలు తక్షణమే ఆపాలి నిలిపివేయాలి

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం అత్యవసర పరిస్థితులు వచ్చినప్పుడు ప్రాథమిక వైద్యం కోసం గ్రామాల్లో ఆర్ఎంపీ వైద్యులు అవసరం గ్రామాల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన హెల్త్ వర్కర్లు ఇచ్చే టాబ్లెట్లు ప్రజలకు వచ్చే అనారోగ్య సమస్యలు తగ్గించలేవని ప్రాథమిక వైద్యం కోసం ఆర్ఎంపీ వైద్యులు అవసరమని. డబ్బులు ఉన్నా లేకపోయినా ఇంటి వద్ద కొచ్చి రాత్రి పగలనకుండా ప్రాథమిక వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ ను మెరుగుపరచాలని లేకుంటే ఆర్ఎంపి వైద్యుల్ని మానేపిచ్చి పట్టణంలో ఉన్న ప్రైవేటు ఆసుపత్రులని బాగు చేసి ఆర్ఎంపి వైద్యుల నోట్లో మన్ను కొట్టినట్టు అవుతుందని. పేద ప్రజలకు పట్టణాల్లో ఉన్న ప్రైవేటు హాస్పిటల్ వల్ల పేద ప్రజలకు నష్టం జరుగుతుందని. సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ దుమ్ముగూడెం మండల కార్యదర్శి సాయన్న అన్నారు. ఏది ఏమైనప్పటికీ ఆర్ఎంపి వైద్యులు గ్రామాల్లో ప్రాథమిక వైద్యం అందించడం కోసం ఉండాల్సిందేనని అన్నారు.

## వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించాలి. కొండాచరణ్



ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చర్ల మండలంలో పూసుగుప్ప పంచాయతీ పరిధిలో గల వద్దిపేట చెక్ డాం నిర్మిస్తామని లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మిస్తామని గత ప్రభుత్వాలు ప్రజలను నమ్మబలికి ఓట్లు వేయించుకొని ప్రభుత్వాలు ఏర్పాటు చేసుకొని సమస్యని ఏమాత్రం పట్టించుకోకుండా గాలికి వదిలేశారు. ఇదిగో చేస్తాం అదిగో చేస్తామంటూ ఏళ్ల తరబడి కాలం వెళ్ళబుచ్చారు తూతూ మంత్రపు సర్వేలు జరిపి ప్రజలని తప్పు దోవ పట్టించారు. ప్రతి ఏడు పంట ప్రకృతి వైపరీత్యాలకు ఎండిపోతుందని అన్నారు. మండలంలో లెనిన్ కాలనీ పాత చర్ల పూజారి గూడెం మల్లారం సింగసముద్రం ఉప్పరిగుడం గన్నవరం కాలనీ రేగుంట కత్తి గూడెం కొయ్యూరు చీమలపాడు సుందరయ్య కాలనీ గొల్లగూడెం సుబ్బంపేట తదితర గ్రామాలకు సంబంధించిన ప్రజలు రైతులు వర్షాధారం పైనే పంటలు పండిస్తున్నారని అన్నారు. దాని ఫలితంగా చెక్ డాం నిర్మించాలని ప్రతిపాదన కూడా నాడు జరిగిందని అన్నారు. అయినప్పటికీ ఆ ప్రతిపాదన కాగితాలు మగ్గుతుంది తప్ప కార్యచరణకు దాల్చడం లేదని వాపోయారు. గత ప్రభుత్వాల వద్ద చర్ల మండలంలోని 22 గ్రామాల ప్రజలు మోసపోయారని ఇప్పుడున్న ఈ ప్రభుత్వంలోనన్నా రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 22 గ్రామాల ప్రజల అభివృద్ధి కోసం ఏడు ఎనిమిది వేల ఎకరాల భూమి సాగులోకి రావడం కోసం వద్దిపేట గ్రామం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ని ఏర్పాటు చేసి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనియెడల ప్రజాపంథా ప్రజలను పోరుకు సిద్ధం చేస్తుందనీ సమస్య పరిష్కారానికి కృషి చేస్తుందనీ వద్దిపేట లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మాణ సాధన కోసం జరిగే పోరుకు 22 గ్రామాల ప్రజలు రైతులు యువకులు విద్యార్థులు మేదావులు సంసిద్ధులు కావాలనీ పిలుపునిచ్చారు.

## గ్రామంలో బడిబాట కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/కొల్లాపూర్ ఇంచార్జి/జూన్ 7




చిన్నంబావి మండలం గడ్డ బస్వాపురం గ్రామంలో బడిబాట కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అదే విధంగా మండల పరిషత్ ప్రాధమిక పాఠశాలలో సమావేశంలో ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతు గ్రామంలోని పిల్లలందరినీ కూడా ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని మూడు సంవత్సరాలు నిండిన పిల్లలను అంగన్ వాడికేంద్రాలలో చేర్పించాలని అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ప్రాధమిక పాఠశాల ప్రదానో పాధ్యాయులు కరుణాకర్,శ్రీనివాస్,అంగన్ వాడి టీచర్ వేణమ్మ,అంగన్ వాడి హెల్పపర్ పుష్పవతి, చిన్నారులు,పిల్లలు పాల్గొన్నారు.

## రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని



ప్రజా గొంతుక జూన్ 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రదినిథి

అశ్వారావుపేట మండల కేంద్రం లో శుక్రవారం నాడు అఖిలభారత ప్రగతి శీల రైతు సంఘం అశ్వారావుపేట మండల కమిటీ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి,తహసిల్దార్ కి మెమోరాండం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమనికి కంగాల కన్నయ్య అధ్యక్షతన జరిగింది. ఈ ధర్నాను ఉద్దేశించి అఖిల భారత ప్రగతి శీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోకినెపల్లి ప్రభాకర్,అఖిల భారత ప్రగతి శీల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కంగాల కల్లయ్య,సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా అశ్వారావుపేట మండల కార్యదర్శి వాసం బుచ్చిరాజు లు మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్లో ఏకకాలంలో రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేయాలని,గ్రామాలలో 2024 ఖరీఫ్ సీజన్లో రైతులకు అన్ని రకాల పంటలకు విత్తనాలు,ఎరువులు,పురుగు మందులు,వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు,మినీ ట్రాక్టర్స్ 50 శాతం సబ్సిడీపై ఇవ్వాలని అలాగే వ్యవసాయ పనులు చేస్తూ వ్యవసాయానికి సిద్ధమవుతున్నారు కానీ విత్తనాలు కేవలం జనుము,జీలుగు మాత్రమే ప్రభుత్వం పంపిణీకి సిద్ధం చేసింది జనుము విత్తనాలతో పాటు అన్ని రకాల విత్తనాలు ఎరువులు,పురుగు,మందులు 50% సబ్సిడీతో మరియు వ్యవసాయ ఉత్పత్తి సాధనాలు వ్యవసాయ పరికరాలు మినీ ట్రాక్టర్లు సబ్సిడీతో ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే దళిత,గిరిజన,చిన్న,సన్నకా రులకు ఉచితంగా ఇవ్వాలని అలాగే నూతన ప్రభుత్వం రైతులకు రెండు లక్షల రూపాయలు రుణమాఫీ చేసి మాట నిలబెట్టుకోవాలని మాట్లాడరు. ఈ కార్యక్రమంలో సి పి ఐ యంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా మండల నాయకులు దర్మల శ్రీరాములు కంగాల భూలక్ష్మి కారం మల్లేష్ గొంది లక్ష్మణ్ రావు కంగాల గోవింద్ రావు కొర్రి రాజు దర్మల రాంబాబు సోడెం మల్లేష్ వాసం జోగయ్య తదితరులు పాల్గొన్నారు.

## మంథనిలో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు..

చూసి చూడనట్లు వ్యవరిస్తున్న సంబంధిత అధికారులు

ప్రజా గొంతుక న్యూస్/మంథని/జూన్ 7



వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణ్షే

మంథని మండలం బిట్టుపల్లి గ్రామ పరిధిలోని పెద్ద చెరువులో నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు విచ్చలవిడిగా అనుమతులు ఇస్తూ విలువైన మట్టిని తరలించేందుకు కాంట్రాక్టర్ లకు అనుమతులు ఇస్తున్నారు. మట్టిని తరలింపు లో సమయ పాలన పాటించకుండా రాత్రి సమయంలో కూడా ట్రిప్పర్లతో మట్టిని చేరవేస్తున్నారు. ట్రిప్పర్ల కు టార్ఫిన్ కవర్ లు కప్పకుండా ఓవర్ స్పీడ్ తో వెళ్ళున్నారు. అధిక లోడ్ తో వచ్చే మట్టి లారీల వలన ఈ మధ్య కాలంలో వేసిన ఫోర్ వే లైన్ దెబ్బ తింటుంది. ఆర్ అండ్ బి అధికారులు చూసి చూడనట్లు వ్యవరిస్తున్నారు. డ్రైవర్లు మధ్యము సేవించి ఓవర్ స్పీడ్ తో నడుపుతున్నారు. దీని వలన ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. ఐబీ అధికారులు రోజు వారీగా మట్టిని క్యూబిక్ మీటర్లల్లో కొలతలు తిసుకోవడం లేదు. కాంట్రాక్టర్ లు పెద్ద మొత్తంలో మట్టిని తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. రైతుల పొలంలో తట్టేడు మట్టిని ఇవ్వడానికి దైర్యం రాని అధికారులు వేల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలించి కాంట్రాక్టర్ ల జేబులు నింపటానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత జిల్లా అధికారులు స్పందించి పై విషయం పై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాము.

## దేవరకొండ పట్టణంలో వరుసగా దొంగతనాలు

ప్రజా గుంతక జూన్ 7 ప్రతినిధి శరందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ



దేవరకొండ పట్టణంలో దొంగలు శుక్రవారం నాడు మధ్యాహ్నం పక్క పక్కనే రెండు ఇండ్లలో తాళాలు పగలగొట్టి దొంగతనాలు చేసినట్లు సీఐ నరసింహులు తెలిపారురావు నగర్ లో నివాసముంటున్న ఉంటున్న సింగం నాగేశ్వర్ ఇంటిలో నాలుగు తులాల బంగారం రెండు లక్షల నగదు ఒక్కన్నే నూతన గంటి రామలింగం ఇంట్లో పది తులాల బంగారం మూడు మూడు లక్షల నగదు చోరీకి గురైనట్టు పోలీసులు తెలిపారు బాధ్యతల ఫిర్యాదు మేరకు ఫిర్యాదు కేసు నమోదు చేసి దర్యాప్ చేస్తున్నారు.

## నకిలీ విత్తనాలను తక్షణమే అరికట్టాలి




రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య డిమాండ్

ప్రజా గొంతుక జూన్ 7 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

ములకలపల్లి మండల కేంద్రం లో నకిలీ విత్తనాలను వెంటనే అరికట్టాలని రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు కాసాని ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మండల కేంద్రంలోని సిపిఎం కార్యాలయం నందు తెలంగాణ రైతు సంఘం మండల కమిటీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులకు విత్తనాలు ఎరువులు అధికారులు అందుబాటులో ఉంచాలని అన్నారు. 2 లక్షల రైతు రుణమాఫీ ఓకే ఒక దఫాలో రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా మొత్తంలో వడ్డీ వ్యాపారులు విచ్చలవిడిగా రైతుల దగ్గర దోచుకుంటున్నారని వడ్డీ వ్యాపారులపై అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అన్ని రకాల పంటలకు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూక మామిడి ప్రాజెక్ట్ ఆయకట్టు రైతులందరికీ చివరి కాలువ రైతులకు పంటలు పూర్తి దశ వరకు అధికారులు సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు. గ్రామాలలో రైతులకు అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి పంటలపై అవగాహన చేయాలని అన్నారు. రైతులకు 24 గంటల కరెంట్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి అన్నవరపు సత్యనారాయణ,సంఘం మండల కార్యదర్శి భూకం రవికుమార్,వర్షా శ్రీరాములు,గోపగాని లక్ష్మీ నరసయ్య,శనగాని వినోద్,శ్రీదేవి,గడ్డం వెంకటేశ్వర్లు,కోర్సా వెంకటేశ్వర్లు,కుర్సం ముత్యాలు,గుగులోతు హేమాని,పెంకె భద్రయ్య,పోడియం సీతారాములు,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత- మనందరి బాధ్యత



**-డాక్టర్ వీరబాబు**

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి. ఇరుగు పుల్లారావు

మధిర మండలం మాటూరుపేట పిహెచ్సి వైద్యాధికారి డాక్టర్ హెచ్ వీరబాబు ఆధ్వర్యంలో నాగవరప్పాడు, కాజీ పురం మరియు కెసిఆర్ కాలనీ, కుంటబీడు గ్రామాల్లో ఎన్ సి డి స్క్రీనింగ్, ఫ్రైడే డ్రైడే,డివాటరింగ్ క్యాంపులునిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం, మంగళవారము గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే, డివాటరింగ్, దోమల పెరుగుదల నిర్మూలనపై, పరిసరాల పరిశుభ్రత పై, జ్వరాలపై ఆరోగ్య అవగాహన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని ప్రజలకు తెలియపరిచినారు.

ఈ క్యాంపుల నందు 30 సంవత్సరాల దాటిన వారికి బీపీ , షుగర్ పరీక్షలు నిర్వహించి, కొత్తగా వచ్చిన వారికి తగిన జాగ్రత్తలు, ఆరోగ్య సలహాలు, మందులు వాడుతున్న వారికి కంట్రోల్ లో ఉంచుకోవడం గురించిన జాగ్రత్తలు, ఆహార నియంత్రణ, వ్యాయామం, నడక, నెలకు సరిపోను మందులు మల్టీ విటమిన్, బి కాంప్లెక్స్, ఐరన్, కాల్షియం,మాత్రలను ఇవ్వటం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగా గుర్తించిన వారిని థైరాయిడ్ సి బి పి ఎల్ ఎహె టీ ఆర్ యఫ్ టీ కొలెస్ట్రాల్, ఎహె బి ఏ 1సి ఇతర పరీక్షలు కొరకు మాటూరు పేట పీహెచ్సీకి రిఫర్ చేయడం జరిగినది.ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ భాస్కరరావు, ఏఎన్ఎం సత్యవాణి తదితరులు పాల్గొన్నారు.

## దేవరకొండలో మురికి కాలువలో మహిళ అనుమానాస్పద మృతి

దేవరకొండ జూన్ 07 ప్రతినిధి :



సి రందాసు వెంకటేశ్వర్లు దేవరకొండ జిల్లా నల్గొండ

దేవరకొండ పట్టణంలో డిండి రోడ్లో స్థానిక వ్యవసాయ మార్కెట్లో మురికి కాలువలో మహిళ మృతదేహం కలకలం రేపేంది. స్థానికుల ద్వారా సమాచారం తెలుసుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికి అనంతరం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నాంపల్లి మండలం ఎస్ లింగోటం గ్రామనికి చెందిన దుబ్బ శోభ అనే మహిళ మతిస్థిమితం సరిగ్గా లేక గురువారం సాయంత్రం దేవరకొండకు వచ్చిందని ఆమె మతిస్థిమితం బాగాలేక అనుమానాస్పద స్థితిలో మృతి చెంది ఉండవచ్చునని పోలీసులు తెలిపారు. పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దేవరకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

## పిడుగుపాటుకు గుర్రై ఐదు గేదలు మృతి



ప్రజాగొంతుక,చౌడాపూర్:

చౌడాపూర్ మండలం లోని లింగనపల్లి గ్రామానికి చెందిన ఆలకుంట లాలు,తండ్రి ఎర్రన్న అనే నిరుపేద రైతు కి చెందిన గేదెలు శుక్రవారం రోజున పిడుగు పాటుకు గుర్రై 5 గేదెలు మృతి చెందడం జరిగింది.నిరుపేద రైతు లాలు దాదాపు 7 లక్షల వరకు నష్టపోవడం జరిగింది.ఈ సందర్భంగా బాధితులు లాలు మాట్లాడుతూ ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరడం జరిగింది.

## జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిందితుడికి జైలు శిక్ష

**ఎస్సైకి, కానిస్టేబుల్స్ కి సత్కరించిన ఇన్స్పెక్టర్ నాగరాజు**

ప్రజాగొంతుక న్యూస్ జూన్ 07, జవహర్ నగర్ ప్రతినిధి.

మేడ్చల్ జిల్లా, రాచకొండ కమిషనరేట్ పరిధి జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మహారాష్ట్ర నివాసి బాలాజీ నగర్ కు చెందిన రాజేష్ మండల్ వయసు 32 అను నిందితుడు బాలికను అపహరణ చేసి అత్యాచారానికి పాల్పడగా అప్పటి ఇన్స్పెక్టర్ పి బిక్షపతి రావు క్రైమ్ నెంబర్ 791/2019 %ఖ/హ 366(ఘ) 376 (2), (×), (అ)493 ఘాజ% పోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి కుషాయిగూడ ఏసిపి శివకుమార్ సైటీఫిక్ గా దర్యాప్తు చేసి చట్టం కింద కేసు నమోదు చేసి మల్కాజ్గిరి %మీాజీ% కోర్టు యందు నిందితునిపై చార్జ్ సీట్ దాఖలు చేయగా కోర్టు నిందితుడికి 20 సం,, రాలు జైలు శిక్ష 8000 రూ,,లు జరిమానా విధించారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ ఇన్స్పెక్టర్ జి.నాగరాజు అడ్మిన్ ఎస్సై ఇద్రిస్ అలీతో కలిసి కోర్టు పిపి రాజమల్లుని కోర్టు కానిస్టేబుల్స్ ఎస్.సతీష్, ఎన్. గణేష్ లను శాలువాతో సత్కరించి సిపి ద్వారా రివార్డు అందిస్తామని అన్నారు, చట్టానికి వ్యతిరేకంగా నేరము చేసి చట్టం నుండి ఎవరు తప్పించుకోవడం సాధ్యం కాదని ఇన్స్పెక్టర్ జి నాగరాజు అన్నారు.


## కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని ఎంపీగా గెలిపించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు

**-రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి**

**-మండల బీజేపీ పార్టీ అధ్యక్షులు బందయ్య**

ప్రజాగొంతుక,చౌడాపూర్:

రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మిట్ట పరమేశ్వర్ రెడ్డి శుక్రవారం రోజున ఓ ప్రకటన లో మాట్లాడుతూ చేవెళ్ల పార్లమెంట్ భారతీయ జనతా పార్టీ అభ్యర్థిగా కొండా విశ్వేశ్వర్ రెడ్డి ని,మా సారథ్యం లో జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో మాపై నమ్మకం ఉంచి మమ్మల్ని ఆశీర్వదించి పరిగి నియోజకవర్గం నుండి గతంలో యెన్నడు లేని విధంగా,6 నెలల ముందు అసెంబ్లీ ఎన్నికల్లో 16,000 వేల నుండి 2024 లో ఇప్పుడు జరిగిన పార్లమెంట్ ఎన్నికలు వచ్చేసరికి మొదటి సారిగా 73,000 వేల పైచిలుకు అత్యధిక ఓట్లు వేసి కాంగ్రెస్ అధికార పార్టీ కంటే దాదాపుగా భారతీయ జనతా పార్టీకి 2,000 వేలు పైచిలుకు మెజార్టీ రావడానికి సహకరించిన జిల్లా అధ్యక్షులు మాధవ రెడ్డి, రాష్ట్ర నాయకులు వెన్న ఈశ్వరప్ప ,కరణం ప్రహ్లాద రావు, ఘనపూర్ వెంకటయ్య,రాములు,గిరిమోని శ్రీనివాస్,రవి గౌడ్,మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి స్వామి వెంకటరామిరెడ్డి, భారతీయ జనతా పార్టీ చౌడపూర్ మండల అధ్యక్షులు బందయ్య,జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి శ్రీనివాసులు,మండల ప్రధాన కార్యదర్శిలు రాజశేఖర్,రామాంజనేయులు కి పరిగి నియోజకవర్గంలోని జిల్లా నాయకులకు,సీనియర్ నాయకులకు,వివిధ గ్రామాలలోని బీజేపీ యువకులకు,వివిధ పార్టీలకు చెందిన నాయకులు ప్రత్యక్షంగా,పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తూ అదేవిధంగా ప్రతీ ఒక్క ఓటరు మహాశయులకు పేరు పేరున నా పాదాభివందనం..మీ ఆశీర్వాదం ఇకపై ఎల్లప్పుడూ భారతీయ జనతా పార్టీ పై ఇలాగే కొనసాగాలని ఆకాంక్షిస్తూ,



మమ్మల్ని నమ్ముకున్న ప్రతీ ఒక్క కార్యకర్త కు ఓటర్లకు ఏ ఆపద వచ్చిన అందుబాటులో ఉంటూ సహాయ సహకారాలు అందిస్తాం.. మీ హక్కుల కోసం మేము పోరాడుతు సదా మీ సేవలో ఉంటామని మీ మిట్ట పరమేశ్వర్ రెడ్డి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరిగి నియోజకవర్గం, వికారాబాద్ జిల్లా అని మాట్లాడడం జరిగింది.

## బడిఈడు పిల్లలంతా బడిలో చేరాలి: బంజరుపల్లి ప్రధానో పాధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర రెడ్డి

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 7: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన, ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా బంజరు పల్లి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులు సానికొమ్ము వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో, శు క్రవారం రోజున అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్ పర్సన్, తల్లిదండ్రులు అంగన్వాడీ టీచర్లు సమక్షంలో విద్యార్థిని విద్యార్థులతో ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, బడిబాట కార్య క్రమంలో భాగంగా బడి ఈడు పిల్లలందరూ బడిలో చేరాలని, ఏ ఒక్క విద్యార్థి కూడా బడిని వదిలిపెట్టి ఇతరత్రా పనులు చేయకూడదని, ప్రతి పిల్లవాడు బడిలో ఉండే విధంగా మన గ్రామ ప్రభుత్వ బడిలో చేరే విధంగా గ్రామంలోని ప్రతి ఒక్క విద్యావంతులు, మేధావులు, నాయకులు, కార్యకర్తలు అందరూ తోడ్పాటును, సహకారాన్ని అందించాలని ప్రధానోపాధ్యాయులు, తల్లి దండ్రులను కోరారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా, పాఠశాలలో మౌలిక సదుపా యాల కల్పనకు ఎంతగానో కృషి చేస్తుందని, అన్ని పాఠశాలలను ఆకర్షణీయంగా ఆహ్లాదకరంగా అన్ని హంగులతో మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా కార్యక్రమాన్ని అమలు చేస్తుందని, జూన్ 12న పాఠశాల ప్రారంభ సమ యానికి విద్యార్థులకు ఆహ్లాదకరమైన తరగతి గదులతో కూడిన పాఠశాల వాతావరణాన్ని అందుబాటు లోకి తీసుకొస్తున్న సందర్భానికి గుర్తు చేస్తూ, ప్రతి విద్యార్థి ప్రభుత్వ పాఠశాలలో చేరాలని, అన్ని ఉచిత సౌకర్యాలను అనగా ఉచిత యూనిఫాం, మధ్యాహ్న భోజనం,ఉచిత పాఠ్య పుస్తకాలు,వర్క్ షీట్స్ తదితర సదుపాయాలను ఉపయోగించుకోవాలని ఈ సందర్భంగా కోరారు.




ఈ సందర్భంగా గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ శ్రీమతి నాగజ్యోతి, ఉపాధ్యాయురాలు మర్రిపల్లి శ్రీలత, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్ , అంగన్వాడి టీచర్ భవాని, విద్యార్థుల తల్లి దండ్రులు తప్పట్ల గణపతి, గంగయ్య, జగన్నాథం, సమ్మయ్య, కనకం మహేష్, కనకం నరేష్, లలిత , బల్గూరి ఐలమ్మ , సిఆర్పి నర్సింగ్, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల శ్రేయోభిలాషులు, అందరూ పాల్గొని బడిబాట కార్యక్రమం సందర్భంగా చేపట్టిన ర్యాలీని విజయవంతం చేయడం జరిగింది.

## భూ సమస్యలపై రైతుల ధర్నాను జయప్రదం చేయండి

**- సీపీఎం చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్**

ప్రజా గొంతుక ప్రతినిధి/చిల్పూర్:

సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 10 న చిల్పూర్ ఎమ్మార్వో కార్యాలయం ముందు ఉదయం 11 గంటలకు ధర్నా కార్యక్రమం జయప్రదం చేయాలని పార్టీ నాయకులు పిలుపునిచ్చారు.చిల్పూరు మండల కేంద్రంలో సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో మండలంలో జరుగుతున్న భూ సమస్యలపై రౌండ్ టేబుల్ సమావేశం సిఐటియు చిల్పూర్ మండల అధ్యక్షుడు అపరాది రాజు అధ్యక్షతన నిర్వహించారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి మండలంలోని వివిధ గ్రామాల నుంచి రైతులు వారి సమస్యలతో కూడిన భూమి పత్రాలను పట్టుకొని వచ్చి రౌండ్ సమావేశంలో పాల్గొన్న వివిధ సంఘాల నాయకులకు రైతులకు వివరించారు.అనంతరం సిపిఎం పార్టీ చిల్పూర్ మండల కార్యదర్శి సాదం రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం ధరణి అనే అంశంతో కొత్త నిబంధనలు పెట్టి రైతులను అనేక ఇబ్బందుల పాలు చేసిందని అన్నారు.రైతుల మధ్యల చిన్నచిన్న సమస్యలు ఉంటే వాటిని ఆసరాగా తీసుకొని రెవెన్యూ అధికారులు దాన్ని పెద్దదిగా చేసి రైతులను కోర్టుకెక్కిచ్చినటువంటి పరిస్థితులు ఉన్నాయని,సమావేశంలో రైతుల వద్ద నుండి అనేక భూ సమస్యలు వచ్చాయని,పరిస్థితి ఇలా పునారావృతం అవుతా ఉంటే పాలకులు మాత్రం రైతులకు ఇది చేస్తాం అది చేస్తాం అంటూ ప్రగల్భాలు పలికి అధికారం చేజిక్కించుకొని అధికారులను దగ్గర పెట్టుకొని వారికి సంబంధించినటువంటి వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ,వారి దగ్గర నుంచి డబ్బులు దండుకొని అధికారులు లీడర్లు పంచుకున్నటువంటి పరిస్థితులు బయటికి వస్తున్నటువంటి తరుణం ఉందని,ఇంకా కొంతమంది తెల్ల కాగితాల మీద భూములు కొనుగోలు చేస్తే,వాటిని ఆసరాగా చేసుకొని అమ్మిన వ్యక్తులు అమ్మలేదని రెవెన్యూ అధికారుల అండ దండలతో అట్టి భూములను కొన్నవారికి పట్టాలు కాకుండా ఏళ్ల తరబడి ఇబ్బందులు పడుతున్న రైతు కుటుంబాలు చాలా ఉన్నాయని ఇలాంటి వాటికి రెవెన్యూ అధికారులు కింది స్థాయి వరకు దిగి భూమి ఎవరి ఆధీనంలో ఉన్నది ఇది అసలు ఎవరికీ చెందాలి అని పూర్తిస్థాయిలో దీన్ని నివేదిక తయారుచేసి అసలైన రైతులకు ఇచ్చి వారికి వెంటనే పట్టాలు చేస్తే రైతులకు ఇబ్బందులు ఉండేది కాదని అన్నారు.కానీ అధికారులు భూమిపై ఉన్న రైతులకు పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించడం వల్ల కూడా పోర్టులో ఉన్న భూములు సమస్యలు పరిష్కారం అవడంలో విఫలమవుతున్నాయి అన్నారు.ఇలాంటి సమస్యలు పునరావృత్తం కాకుండా ఉండాలని రైతులు ఐక్యమై దోపిడి చేస్తున్నటువంటి అధికారులను రెవెన్యూ డిపార్ట్మెంట్ సంబంధించిన వారిని నిలదీస్తున్న



క్రమంలో ఇప్పుడున్న ఎమ్మార్వో న్యూసెన్స్ కేస్ లు అని రైతులపై కేసులు నమోదు చేసి మండలంలో ఉన్న రైతులను భయభ్రాంతులకు గురిచేస్తూ రాజకీయ నాయకురాలుగా అధికార పార్టీల తొత్తుగా వ్యవహరిస్తున్న ఎమ్మార్వో పై పై అధికారులు చర్యలు తీసుకోకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మరిన్ని పోరాటాలను ఉధృతం చేస్తామని డిమాండ్ చేశారు.మండలంలోని రైతులు ఈనెల 10వ తేదీన ఉదయం 11 గంటలకు చిల్పూర్ ఎమ్మార్వో ఆఫీస్ ముందు సమస్యలపై ధర్నా కార్యక్రమం చేపట్టాం కావున నియమి సమస్యలతో ఉన్నవారు కచ్చితంగా వచ్చి ఈ ధర్నా కార్యక్రమంలో పాల్గొని మీ సమస్యల్ని అధికారుల దృష్టికి తీసుకుపోవడాలని దానిపై కమ్యూనిస్టు పార్టీగా మేము ముందు ఉంటామని మీ తరఫున ఎర్రజెండా పోరాటం చేస్తుందని అండదండలుగా ఉంటుందని కోరారు.ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో మద్దతుగా సిపిఐ మండల సహాయ కార్యదర్శి బోనగిరి కుమారస్వామి పాల్గొని రైతుల సమస్యలు అనేక ఉన్నప్పటికీ సమస్యలు పరిష్కరించకుండా అధికారులు అలసత్వంతో రోజురోజుకు రైతుల సమస్యలు విరిగిపోతున్నాయి తప్ప రైతులు అధికారులను నిలదీసి అడిగితే కేసులు పెట్టడం ఇది సరైనది కాదు వెంటనే ఎమ్మార్వో పైఅధికారులు చర్యలు చేపట్టాలని లేనియెడల ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీగా సిల్పూరు మండలంలో రైతులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ నెల 10న సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో చేపట్టే ధర్నాకు పూర్తి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ మండలంలోని రైతులందరూ పెద్ద ఎత్తున వచ్చి కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని రైతుల సమస్యలపై పోరాటానికి కమ్యూనిస్టు పార్టీలు ప్రజా పోరాటాలు తప్ప ప్రజా పోరాటాలతో సమస్యలు పరిష్కారం తప్ప వేరే మార్గం లేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో జిఎంపిఎస్ మండల కార్యదర్శి ఆవుల ప్రభాకర్,గుంటి భీమన్న,బోనగిరి కనకయ్య,మంద రాజు,సుంక శాయం,అలీశాల సమ్మయ్య,గోలి శివ శంకర్,కట్టె యెల్లయ్య,నలిమెల యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.


## వరదల వలన ప్రాణనష్టం జరగకుండా అధికారులు
# అప్రమత్తంగా ఉండాలి: రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు సీతక్క

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 7:వర్షాకాలం సమీపిస్తున్న నేపథ్యంలో అధికారులు అప్ర మత్తంగా ఉండాలని, గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు అనేక గ్రామాలు నీట మునిగి ప్రాణాలు కోల్పోయిన పరిస్థితి, ఈ ఏడాది ఎలాంటి ప్రాణనష్టం ఆస్తి నష్టం జరగకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలనీ నీటిపారుదల శాఖ అధికారులును

ఎప్పటికప్పుడు గ్రామాల్లో ఉన్న చెరువులు కుంటలు పరిశీలించి, ఏమైనా మరమ త్తులు ఉంటే నా దృష్టికి తీసుకువస్తే డీఎంఎఫ్ట్ నిధులు మంజూరు చేస్తానని అధికారు లకు సూచించారు. కరకట్ట నిర్మాణ పనులను త్వరితగతిన చేపట్టాలనీ, గోదావరి జంపన్న వాగు ఉదృతి మూలాన గత ఏడాది అనేక గ్రామాల్లో నీరు చేరి, ముంపుకు గురైన పరిస్థితి నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ముంపుకు గల కారణాలను గుర్తించి తగు చర్యలు తీసుకో వాలని అధికారులకు సూచించారు.మారేడు గుండ చెరువు కట్ట నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలి రైతులకు ప్రజలకు ఇబ్బందులు లేకుండా అందరూ పని చేయాలని అధికారులకు సూచన చేశారు.





## మాజీ సీఎం కెసిఆర్ ను
## మర్యాదపూర్వకంగా కలిసిన సబితా ఇంద్ర రెడ్డి

ప్రజా గొంతుక// ప్రతినిధి//
మహేశ్వరం// చిక్కిరి శ్రీకాంత్)

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత శ్రీ. కేసీఆర్ ని తన వ్యవసాయ క్షేత్రంలో,..మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ తో కలిసి మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ మంత్రి, మహేశ్వరం నియోజకవర్గం శాసన సభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి.

# తీన్మార్ మల్లన్న గెలుపు చరితాత్మకం





## -బచ్చన్నపేటలో గెలుపు సంబరాలు
## -బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా, బచ్చన్నపేట మండల కేంద్రంలో తీన్మార్ మల్లన్న పట్టభద్రుల ఎన్నికల్లో గెలుపొందడంతో జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి ఆదేశాల మేరకు బచ్చన్నపేట పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చౌరస్తాలో టపాసులు కాల్చి స్వీట్లు పంచి ,జై మల్లన్న జై రేవంత్ రెడ్డి జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు .అనంతరం వారు మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుక, జర్నలిస్ట్ ,తీన్మార్ మల్లన్న గెలుపొందడం చరితాత్మక విజయమని ఈ సందర్భంగా వారికి బచ్చన్నపేట మండలం నుండి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా సందీప్, కిసాన్ స్టేట్ కోఆర్డినేటర్ నిడిగొండ శ్రీనివాస్, జంగిటి విద్యనాథ్ ,బాలకిషన్ గౌడ్ ,అల్వాల ఎల్లయ్య, చెరుకూరి శ్రీనివాస్, ఎద్దు హరీష్, దిడిగా రమేష్, గుర్రపు బాలరాజు, కాజ మైనుద్దీన్, దాచేపల్లి రాజయ్య, హరికృష్ణ, సందెల రాములు, సిద్ధులు, కాంగ్రెస్ పార్టీ బేడ బుడగ జంగాల నాయకులు చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి తదితరులు పాల్గొన్నారు

## కాళేశ్వరం ప్రాజెక్టు మరమ్మతు పనులను
## పరిశీలించిన మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి



ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 7:కాళేశ్వరం ప్రాజెక్టు కింద నిర్మించిన మేడిగడ్డ అన్నారం, సుందిళ్ల బ్యారేజ్ లో ఉన్న డ్యామే జీలను రిపేరు చేయడానికి, యుద్ధ ప్రతిపాదన పనులు మూర్తి చేయాలని ప్రభుత్వం సూచిస్తుందని, భారీ నీటిపారుదల శాఖ మంత్రి వర్యులు ఉత్తం కుమార్ రెడ్డితో కలిసి పరిశీలించిన, భూపాల పల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, వీరి వెంట జిల్లా అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, జంగా రాఘవరెడ్డి, ముఖ్య నాయకులు, ప్రాజెక్ట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలి:: ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కే అనిల్ కుమార్.

ములుగు జూన్ 7: జిల్లాలోని ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని, మిషన్ భగీరథ సర్వే విజయవంతం చేయాలనిజిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.

శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీనివాస్ రావు తో కలిసి మిషన్ భగీరథ సర్వే మొబైల్ అప్లికే షన్, నిర్వహణ పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామం లో ప్రతి ఇంటికి, త్రాగునీరు అందించే ముఖ్య ఉద్దేశం తో, ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ సర్వే కు శ్రీకారం చుట్టిందని, ములుగు జిల్లా లో ఈ సర్వే ఎలాంటి ఇబ్బందులూ లేకుండా విజయవంతం చేయాలని అన్నారు.

మిషన్ భగీరథ సర్వే లో సర్వేయర్ కు కేటాయించిన గ్రామాలలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని , ఇంటికి నల్లా కనెక్షన్ ఉందా లేదా , ఉంటే ఆ కుటుంబానికి సరిపడ నీరు అందుతుందా లేదా , కనెక్షన్ ఉన్నా కూడా, నల్లా పని చేయకపోతే ఎందుకు పని చేయడం లేదనే అంశాలను, పూర్తి వివరాలు మొబైల్ అప్లికేషన్ లో నమోదు చేయాల్సి ఉంటుందని తెలిపారు.అనంతరం మిషన్ భగీరథ ఎస్ ఈ శ్రీనివాస్ రావు మాట్లా డుతూ, మిషన్ భగీరథ సర్వే ముఖ్య ఉద్దేశం ప్రతి ఇంటికి త్రాగునీరు అందించాలని నల్లా కనెక్షన్ తప్పనిసరిగా ఉండే విధంగా చూడాలని, నల్లా కనెక్షన్ లేని గృహాలకు త్వరలోనే నల్లా కనెక్షన్లు అందించడం




జరుగుతుందనీ తెలిపారు.ఈ సమావేశం లో మిషన్ భగీరథ ఈ ఈ సుభాష్ , డి ఈ హజార్ , ములుగు ఎంపీడీవో రామకృష్ణ , ఎంపీఓ లు, ఏ ఈ లు , ఫిల్డ్ అసిస్టెంట్లు, వి వో ఏ లు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలి:: రాష్ట్ర మంత్రి వర్యులు సీతక్క



పెద్దమ్మతల్లి బోనాల పండుగకు హాజరైన మంత్రి.

ప్రజాగొంతుక న్యూస్ /ములుగు జిల్లా/ ప్రతినిధి: కె అనిల్ కుమార్.

ములుగు జూన్ 7: కొత్తగూడ మండలం లోని, మోకాళ్ళపల్లి గ్రామములో, పెద్దమ్మ తల్లి బోనాల పండుగ కు హాజరైన రాష్ట్ర పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు డాక్టర్ దనసరి అనసూయ సీతక్క. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీ స్సులు రాష్ట్ర ప్రజలకు ఉండాలని, పంట పొలాలతో, సుఖ,సంతోషాలతో ఉండాలని ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్దమ్మ తల్లి దీవెనలు ఆశీర్వాదాలు ఉండాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, బ్లాక్,మండల, గ్రామ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా గొంతుక కు పట్టం కట్టిన పట్టభద్రులు...

## ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు హార్దిక శుభాకాంక్షలు బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

పట్టభద్రుల ఉప ఎన్నికల్లో, ఎమ్మెల్సీగా గెలిచిన తీన్మార్ మల్లన్నకు హార్దిక శుభాకాంక్షలు అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల బాల్రెడ్డి, సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్, యువ నాయకులు ఎద్దు హరీష్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నిక ఏదైనా గెలుపు కాంగ్రెస్ పార్టీదే అన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టభద్రులు జర్నలిస్ట్ తీన్మార్ మల్లన్నకు పట్టం కట్టారని అన్నారు. తీన్మార్ మల్లన్న గెలుపు చరితాత్మక విజయం అని ,పట్టభద్రుల తరఫున పోరాడే ప్రజా గొంతుక తీన్మార్ మల్లన్న అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి



, జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి పిలుపుమేరకు రాత్రింబవలు పట్టభద్రుల ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించి, ఉత్తేజ పరిచిన ప్రతి కార్యకర్తకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు, తీన్మార్ మల్లన్నకు ఓటు వేసి గెలిపించిన పట్టభద్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కష్టపడ్డ ప్రతి కార్యకర్తను కాంగ్రెస్ పార్టీ కంటికి రెప్పల కాపాడుకుంటుందని అన్నారు.

## ఎంపీ ని కలిసిన గిద్దెల రమేష్



ప్రజా గొంతుక ప్రతినిధి/ బచ్చన్నపేట మండలం

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం, పడమటికేశవపూర్ మాజీ సర్పంచ్ గిద్దెల రమేష్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులతో కలిసి ఎంపి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చ అందించారు .జరిగిన బోనగిరి ఎంపీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై కృషి చేసిన ప్రతి కార్యకర్తకు, నాయకులకు ధన్యవాదాలు తెలిపారు .ఈ సందర్భంగా వేణు గౌడ్ ,అఖిల్ మాల, మచ్చ సందీప్, కర్ణాకర్, అభి తదితరులు పాల్గొన్నారు.